

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా





సంపుటి - 07 | సంచిక 73 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 12, ఫిబ్రవరి 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# ఏకపక్ష పోరు.. ఎక్కడా లేదు !

పోటెత్తిన ఓటర్లు.. భారీ శాతం ఓటింగ్లో పాల్గొన్న ప్రజలు

చైతన్యానికి చేరువలో ఓటర్లు

కష్టం మీద ప్రతి చోట గట్టెక్కనున్న కాంగ్రెస్ పార్టీ

అధికార పార్టీకి ముచ్చెమటలు పట్టించిన ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్

మూలాలు లేకుండా చేయడం ఏమో గాని మెరిసిపోయేలా దూసుకుపోతున్న బీఆర్ఎస్

ప్రభుత్వ పథకాల అమలు అలసత్వం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది

హోరాహోరీగా సాగిన పొట్టితత్వం..

నిజమైన నాయకులను విస్మరించిన ప్రధాన పార్టీలు

పార్టీలు మారినోనికున్నంత బలం సొంత పార్టీ నాయకులకు లేదు

డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

రసవత్తరంగా మారిన మున్సిపల్ ఎన్నికల పోరులో ప్రజలు జవాబుదారీతనాన్ని ప్రదర్శించినట్లు కనిపిస్తుందని డాక్టర్ బరిగెల శివ అభిప్రాయ పడ్డారు.ప్రజాసేవను విస్మరిస్తే ప్రత్యక్ష ఎన్నికల పోరులో ఓటర్లు ఎలాంటి ప్రభావాన్ని చూపగలరో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల పోరు స్పష్టంగా వెలుగు చూస్తుందన్నారు.ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా ప్రయత్నించిన నాయకులకు ఓటర్లు ముచ్చెమటలు పట్టించారన్నారు.కోట్ల రూపాయలు కుమ్మరిస్తున్న ప్రజా విశ్వాసాన్ని గెలుచుకోలేక పోయారని గుర్తు చేశారు.అధికార ప్రభావం ప్రతిపక్ష ప్రభావం ప్రజలపై ఏ విధమైన ప్రభావం చూపించిందో ఈ నెల 13వ తారీఖున ఎన్నికల ఫలితాలు విడుదలను బట్టి రుజువు కాబోతుందన్నారు.అధికార పార్టీకి అన్ని రకాల ప్రభుత్వ యంత్రాంగాలు మూకుమ్మడిగా సహకరిస్తూ అండగా నిలబడినప్పటికిని అతికష్టం మీద గట్టేక్కాల్సిన పరిస్థితులు ఏర్పడబోతున్నాయన్నారు.ప్రతి చోట బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గట్టి పోటీని ఇవ్వడమే కాకుండా అధికార పార్టీని ముప్పు తిప్పలు పెట్టారన్నారు.అధికార పార్టీకి పూర్తిగా సహకరించిన ప్రభుత్వ యంత్రాంగాలు ప్రభుత్వం తరపున అభ్యర్థులను గెలిపించడం కోసం పరోక్ష సహకారం అందించినట్లుగా ప్రజలు విమర్శిస్తున్నారన్నారు.అధికార పార్టీ తరపున నిలబడిన అభ్యర్థులకు గౌరవ, మర్యాదలు, కల్పిస్తూ,ప్రతిపక్ష హోదాలో పోటీలో

- మిగతా 2లో..



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



## తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు
## పోలింగ్ శాతం ఎంతంటే...!

ప్రశాంతంగా ముగిసిన
తెలంగాణ మున్సిపల్ ఎన్నికల పోలింగ్
రాష్ట్రవ్యాప్తంగా 73.03 శాతం పోలింగ్ నమోదు
అత్యధికంగా చౌటుప్పల్‌లో, అత్యల్పంగా నందికొండలో ఓటింగ్
ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు, 14న మేయర్, చైర్‌పర్సన్ల ఎన్నిక



2

## ఏసీపీతో వాగ్వాదానికి దిగిన ధర్మపురి అర్వింద్

నిజామాబాద్ బూత్ నెంబర్ 7లో ఓ కానిస్టేబుల్ కాంగ్రెస్ కు అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్న అర్వింద్
కానిస్టేబుల్ తప్పు చేస్తే మీరు చేసినట్టేనని ఏసీపీతో అర్వింద్ వాగ్వాదం
ప్రత్యర్థి పార్టీలు కుల ప్రస్తావన తీసుకురావడంపై ఆగ్రహం



2


## కాంగ్రెస్ ప్రభంజనం ఖాయం

7

ఓటర్లు మావైపే నిలిచారు: మహేశ్ కుమార్ గౌడ్

## నేడు భారత్ బంద్.. బ్యాంకింగ్, రవాణా సేవలకు అంతరాయం!

కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా బంద్
10కి పైగా కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు
సమ్మెలో 30 కోట్ల మంది కార్మికులు పాల్గొంటారని అంచనా
ప్రభుత్వ బ్యాంకులు, రవాణా, బీమా సేవలపై ప్రభావం
అత్యవసర సేవలకు బంద్ నుంచి మినహాయింపు



2



## కోలుకున్న ఏపీవో మధుసూదన్

ప్రభుత్వ ఉద్యోగి మధుసూదన్ ఆరోగ్యం కుదుటపడింది
దగ్గరుండి వైద్య సేవలు చేయించిన డాక్టర్ బరిగెల శివ ఎస్సై రాజు
సకాలంలో వైద్య సేవలు అందించారు
త్వరగా స్పందించినందుకు ఫలితం దక్కింది
ప్రజాసేవలో అందరూ ఐక్యంగా పాల్గొనాలి
తోటి వారికి సహాయపడడం అనేది గొప్ప అనుభూతి

2

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
Jai Bheem TV

# కేయూ కళాశాల ప్రిన్సిపల్ పదవి పొడిగింపు

**ఆచార్య మనోహర్ పదవి కాలం మరొక సంవత్సరం కొనసాగింపు**
**ఆచార్య మనోహర్‌ను అభినందిస్తున్న అన్ని వర్గాలు**
**విద్యా బలోపేతంతోపాటు అవినీతిని నియంత్రించే విధంగా సహాయపడాలి**

**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-**



విద్యా వ్యవస్థను పటిష్టత పరుస్తున్నందున కేయూ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య మనోహర్ పదవీకాలం మరొక సంవత్సరం పొడిగిస్తున్నట్లుగా కేయూ వీసి ఆచార్య ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం గురువారం ఉత్తర్వులు వెలువరించారు.కేయూలో పలువిధాల అభివృద్ధి కార్యక్రమాల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తూ విద్యావ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నందుకు గాను ప్రిన్సిపాల్ ఆచార్య మనోహర్ పదవి కాలం మరొక సంవత్సరం పొడిగించ బడినట్లు విశ్వవిద్యాలయ సమాజం భావిస్తుంది. కేయూ కళాశాల ప్రిన్సిపాల్ పదవి కాలం పొడిగించబడడంతో పలువురు ఆచార్యులు అన్నివర్గాల ఉద్యోగులు అన్ని వర్గాల విద్యార్థి పరిశోధకులు ప్రిన్సిపాల్ ఆచార్య మనోహర్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. రానున్నకాలంలో కాకతీయ విశ్వవిద్యాలయం అకాడమిక్స్ పరంగా మరింత బలోపేతం సాధించగలరని దానికోసం ప్రిన్సిపాల్ ఆచార్య మనోహర్ అన్ని విధాలుగా సహకరించగలరని విద్యార్థులు ఆశిస్తున్నారు.

# ఏసీపీతో వాగ్వాదానికి దిగిన ధర్మపురి అర్వింద్

**నిజామాబాద్ బూత్ నెంబర్ 7లో ఓ కానిస్టేబుల్ కాంగ్రెస్ కు అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్న అర్వింద్**
**కానిస్టేబుల్ తప్పు చేస్తే మీరు చేసినట్టేనని ఏసీపీతో అర్వింద్ వాగ్వాదం**
**ప్రత్యర్థి పార్టీలు కుల ప్రస్తావన తీసుకురావడంపై ఆగ్రహం**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**


తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కాసేపట్లో ముగియనుంది. మరోవైపు పోలింగ్ సందర్భంగా నిజామాబాద్ లో ఓ సంఘటన చోటుచేసుకుంది. నిజామాబాద్ పరిధిలోని బూత్ నెంబర్ 7లో శంకర్ అనే కానిస్టేబుల్, మరో మున్సిపల్ ఉద్యోగి కలిసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలంటూ ఓటర్లను ప్రభావితం చేస్తున్నారనే సమాచారం తమకు అందిందంటూ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ అక్కడకు చేరుకున్నారు. వారి తీరుపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అక్కడే ఉన్న ఏసీపీతో ఆయన వాగ్వాదానికి దిగారు. మీ కానిస్టేబుల్ తప్పు చేస్తే... మీరు చేసినట్టేనని అన్నారు. మరోవైపు, వినాయక్ నగర్ డివిజన్ లో అర్వింద్ తో బీజేపీ కార్యకర్తలు మాట్లాడారు. ఓ డివిజన్ లో ప్రత్యర్థులు కుల ప్రస్తావన తెస్తున్నారని కార్యకర్తలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై అర్వింద్ స్పందిస్తూ... క్యాస్ట్ ఫీలింగ్ తెచ్చేవారిని ఒక్కటే అడగాలని... కశ్మీర్ లో, బంగ్లాదేశ్ లో హిందువులను కులం అడిగి చంపారా? లేదా హిందువులు అని చంపారా? అని అడగాలని చెప్పారు.

# నేడు భారత్ బంద్.. బ్యాంకింగ్, రవాణా సేవలకు అంతరాయం!

**కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా బంద్**
**10కి పైగా కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు**
**సమ్మెలో 30 కోట్ల మంది కార్మికులు పాల్గొంటారని అంచనా**
**ప్రభుత్వ బ్యాంకులు, రవాణా, బీమా సేవలపై ప్రభావం**
**అత్యవసర సేవలకు బంద్ నుంచి మినహాయింపు**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పదికి పైగా కార్మిక, రైతు సంఘాలు గురువారం (ఫిబ్రవరి 12) 'భారత్ బంద్'కు పిలుపునిచ్చాయి. కేంద్రం అనుసరిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను నిరసిస్తూ ఈ దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నట్లు కార్మిక సంఘాల ఉమ్మడి వేదిక ప్రకటించింది. ఈ సమ్మెలో సుమారు 30 కోట్ల మంది కార్మికులు పాల్గొంటారని అంచనా వేస్తున్నారు. ఈ బంద్‌కు సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) కూడా సంపూర్ణ మద్దతు ప్రకటించడంతో దీని ప్రభావం దేశవ్యాప్తంగా పలు రంగాలపై పడనుంది. ముఖ్యంగా ప్రభుత్వ రంగ బ్యాంకులు, బీమా, రవాణా, విద్యుత్, బొగ్గు, గ్యాస్ వంటి కీలక రంగాల్లో సేవలకు అంతరాయం కలిగే అవకాశం ఉంది. ఏఐబీఈఏ, ఏఐబీవోఏ వంటి కొన్ని బ్యాంకు ఉద్యోగుల సంఘాలు సమ్మెలో పాల్గొంటున్నందున బ్యాంకింగ్ కార్యకలాపాలు పాక్షికంగా స్తంభించవచ్చు. కొత్త లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, బీమా రంగంలో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను (ఎఫ్‌డీఐ) అనుమతించడాన్ని వెనక్కి తీసుకోవాలని, ప్రైవేటీకరణను నిలిపివేయాలని కార్మిక సంఘాలు ప్రధానంగా డిమాండ్ చేస్తున్నాయి. ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి అమర్‌జీత్ కౌర్ మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలపై నిరసన వ్యక్తం చేసేందుకే ఈ సమ్మెకు పిలుపునిచ్చినట్లు స్పష్టం చేశారు. అయితే, ఆసుపత్రులు, అంబులెన్సులు, ఫార్మసీలు, పాలు వంటి అత్యవసర సేవలకు బంద్ నుంచి మినహాయింపు ఇచ్చారు. ప్రైవేటు కార్యాలయాలు, ఐటీ కంపెనీలు, పాఠశాలలు, కళాశాలలు యథావిధిగా పనిచేసే అవకాశం ఉన్నప్పటికీ, స్థానిక పరిస్థితులను బట్టి వాటి మార్పులు ఉండవచ్చని తెలుస్తోంది.



# ఏకపక్ష పోరు ఎక్కడా లేదు

మొదటి పేజీ తరువాయి

నిలిచిన అభ్యర్థులను పలురకాల ఇబ్బందులకు గురి చేసినట్లుగా పలుచోట్ల జరిగిన సంఘటనలు వెలుగు చూపిస్తున్నాయన్నారు.నిజమైన కార్యకర్తలను,నాయకులను విస్మరించిన ప్రభుత్వ ప్రతిపక్షాలను ఓటర్లు ముచ్చెమటలు పట్టించడమే కాకుండా స్వతంత్ర అభ్యర్థులకు బలంగా సహకరించినట్లు తెలుస్తుందన్నారు.ఓట్లు సంపాదించుకోవడం కోసం అన్ని పార్టీల అభ్యర్థులు పైసలు గుప్పించారని ప్రజలు ఓటర్లు పెద్ద ఎత్తున చర్చించుకుంటున్నారన్నారు. ప్రజలను ప్రభావితం చేయలేకపోయినా ప్రధాన పార్టీలను గమనిస్తుంటే ప్రజలలో చైతన్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుందన్నారు.గెలుపే లక్ష్యంగా అత్యంత విలువైన సొమ్మును ఖర్చు చేసిన పార్టీలు ఓటర్ల మనోభావాలను మాత్రం గెలుచుకోలేకపోయారని స్పష్టత వస్తుందన్నారు.ఒక్కొక్క వార్డు కోసం కోట్ల రూపాయల సొమ్మును ఖర్చు చేసిన ప్రయోజనం లేకుండా పోతుందని తెలిపారు.ఎన్నికల్లో ప్రజలకు పంచుతున్న డబ్బును ఓటర్లను లొంగదీసుకోవడానికి కనపడుతున్న ప్రలోభాలను నిజాయితీగా ప్రజాసేవ కోసం ఉపయోగిస్తే గెలుపు కోసం ఇలాంటి తప్పుడు మార్గాలను ఎంచుకోవలసిన అవసరాలు రాక పోయేవన్నారు.మొత్తం మీద పలుచోట్ల ఘర్షణలు పలుచోట్ల అంతరాయాలతో మున్సిపల్ పోరు ముగిసిందన్నారు.అతి కష్టం మీద గట్టెక్కనున్న ప్రభుత్వం గట్టి పోటీని ఇచ్చిన బీఆర్ఎస్ పార్టీని గమనిస్తుండగా బిజెపి పార్టీ మూడవ స్థానానికి పరిమితమయ్యే ఆస్కారాలు ఎక్కువగా కనిపిస్తున్నాయన్నారు.తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్ ఎన్నికలతో టిఆర్ఎస్ పార్టీ గ్రాఫ్ ఒక్కసారిగా ఊపందుకున్నదని దాని ప్రభావం మున్సిపల్ ఎన్నికల్లో కూడా స్పష్టంగా కానవస్తుందన్నారు.ప్రభుత్వ పథకాలను అమలు పరచడంలో అధికార పార్టీ కనపరుస్తున్న అలసత్వాన్ని బట్టి ప్రజలంతా బీఆర్ఎస్ వైపు మొగ్గుచూపుతున్నారన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వరుసగా అధికారాల్లో కొనసాగుతున్నప్పటికిని తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల్లో ఎనిమిది స్థానాలను గెలుచుకున్న బిజెపి సర్పంచ్ మున్సిపల్ ఎన్నికలలో గట్టి పోటీని ఇవ్వలేకపోగా వెనుక పడడం వల్ల 8 ఎంపీ స్థానాలు తెలంగాణలో ఎలా గెలిచారో అంటూ ప్రజల్లో క్షేత్రస్థాయి అనుమానాలు కలుగుతున్నాయన్నారు.ఎక్కడ చూసినా ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ ,టిఆర్ఎస్ పార్టీలు అధిక సంఖ్యలో మెజార్టీ స్థానాలను గెలుచుకునే ఆస్కారాలు పుష్కలంగా కనిపిస్తున్నాయన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ అణిచివేతని ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు పెద్ద సంఖ్యలో సానుభూతిని తెలుపుతుండగా అధికార పార్టీ నాయకులు మంత్రులు పార్టీ అంతర్గత కుమ్ములాటలతో ప్రజాసేవను పక్కన పెడుతూ అధికార పదవుల కోసం ఆరటపడుతూ పరిపాలన కొనసాగిస్తున్న తీరుపట్ల ప్రజలు తీవ్రమైన వ్యతిరేకంగా ఉన్నారని గుర్తు చేశారు.ఎంత పోటీపడి గెలిచిన ప్రభుత్వం తరఫున గెలుపు మాత్రం ప్రతిపక్షాలను అణిచివేస్తూ గెలుపొందుతున్నట్లుగా,ప్రజలను ఓటర్లను అధికార యంత్రంగాలతో ప్రలోభాలకు గురిచేస్తూ గట్టెక్కుతున్నారన్నది మాత్రం ప్రజల ముందు వెలుగులోనికి వస్తున్నట్లుగా ఓటర్లు భావిస్తున్నారన్నారు.కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో 40 సంవత్సరాల రాజకీయ చరిత్ర గలిగిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లాంటి ప్రధాన నేత ఎంత మానసిక వేదనను అనుభవిస్తున్నారో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలు లోతైన కోణంలో గమనిస్తున్నారు.అదే రకమైన పరిస్థితులు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో జరుగుతున్నాయని అధికార పార్టీలోని అంతర్గత రాజకీయాలు ప్రజల తీవ్ర మనోభావాలను దెబ్బతీస్తున్నాయని గుర్తు చేశారు.ఎలాంటి ఎన్నికల్లోనైనా గెలుపోటములు సహజమని మున్సిపల్ ఎన్నికల్లో గెలిచేటటువంటి నాయకులు పార్టీలతో సంబంధం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందించాలని గుర్తుకు చేస్తూ ఓటమిపాలవుతున్న నాయకులు ప్రజాక్షేత్రంలో ప్రజల తరఫున ప్రతిపక్ష హోదాను కనపరుస్తూ గెలుపొందుతున్న నాయకుల మెడలు వంచి ప్రజలకు ఇవ్వబడిన హామీలను నెరవేర్చబడే విధంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. గెలుపోటములను సమానంగా భావిస్తూ ప్రజల విశ్వాసాన్ని ఓటర్ల నమ్మకాన్ని బలపరచాలని కోరారు.

# కోలుకున్న ఏపీవో మధుసూదన్









**ప్రభుత్వ ఉద్యోగి మధుసూదన్ ఆరోగ్యం కుదుటపడింది**
**దగ్గరుండి వైద్య సేవలు చేయించిన డాక్టర్ బరిగెల శివ ఎస్సై రాజు**
**సకాలంలో వైద్య సేవలు అందించారు**
**త్వరగా స్పందించినందుకు ఫలితం దక్కింది**
**ప్రజాసేవలో అందరూ ఐక్యంగా పాల్గొనాలి**
**తోటి వారికి సహాయపడడం అనేది గొప్ప అనుభూతి**

**వర్ధన్నపేట జై భీమ్ న్యూస్:-**

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గంలోని గూబ్బెడి తండాలో పిఎస్ నెంబర్ 8లో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగి మధుసూదన్ నీరసంతో పడిపోగా ఫిట్స్ వచ్చినట్లు గమనించిన జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ స్థానిక ఎస్సై రాజు సదరు ఉద్యోగి మధుసూదన్ ను పుటాహుటిన ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లి దగ్గరుండి వైద్య సేవలు చేయించడంతో స్పృహలోనికి వచ్చిన ఏపీఓ మధుసూదన్ ఆరోగ్యం కుదుటపడడంతో వైద్యశాల నుండి డిశ్చార్జ్ అయ్యారు.ప్రభుత్వ ఉద్యోగి మధుసూదన్ కోలుకునేంతవరకు దగ్గరుండి వైద్య సేవలు అందించిన డాక్టర్ బరిగెల శివ ఎస్సై రాజు ప్రభుత్వ ఉద్యోగిని కాపాడిన ఘనతను దక్కించు కున్నారు.ఏపీవో పూర్తిగా కోరుకున్నాక కుటుంబ సభ్యులకు అప్పగించి బాధ్యతను నెరవేర్చారు. సాటి మానవులకు కష్టం వచ్చినప్పుడు ఎలా సహాయ పడగలమో ఇలాంటి ఘటనను చూసి అన్ని విధాల నేర్చుకోగలము.తన ప్రాణాన్ని కాపాడి సకాలంలో వైద్య సేవలు



అందించబడే విధంగా తోడ్పాటును అందించి గొప్ప మనసును చాటుకున్న డాక్టర్ బరిగెల శివ ఎస్ఐ రాజులకు ఈపీఓ మధుసూదన్ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు.

# నేటి అంశం: ఆస్తి తీసుకున్న తర్వాత పిల్లలు మిమ్మల్ని పట్టించుకోవట్లేదా?

### ఆ ఆస్తిని వెనక్కి తీసుకోవచ్చు!

**(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)**

చాలామంది తల్లిదండ్రులు ప్రేమతో తమ ఆస్తిని పిల్లల పేరు మీద రాస్తారు. కానీ ఆస్తి చేతికి రాగానే పిల్లలు తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయడం, తిండి పెట్టకపోవడం లేదా ఇంట్లో నుండి గెంటేయడం వంటివి చేస్తున్నారు. ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవడానికి "తల్లిదండ్రుల మరియు వృద్ధుల సంరక్షణ చట్టం, 2007 (మైంటెనెన్సు అండ్ వెల్ఫేర్ అఫ్ పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ యాక్ట్)" ఉంది.

**( వాస్తవాలు, నిజాలు లేదా నిజానిజాలు):**

ఆస్తి వాపసు: ఆస్తి రాసి ఇచ్చేటప్పుడు "నన్ను బాగా చూసుకోవాలి" అనే నిబంధన ఉన్నా లేకపోయినా, పిల్లలు సరిగ్గా చూడకపోతే మీరు ఇచ్చిన గిఫ్ట్ డీడ్ లేదా సెటిల్మెంట్ డీడ్‌ను రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి ఉంది.

భరణం: పిల్లల ఆదాయాన్ని బట్టి వారు తల్లిదండ్రులకు ప్రతి నెలా కొంత మొత్తాన్ని (గరిష్టంగా ?10,000 లేదా అంతకంటే ఎక్కువ) భరణంగా చెల్లించాల్సి ఉంటుంది.


**పరిష్కారం (ది సొల్యూషన్ - స్టెప్ బై స్టెప్):**

1. ట్రిబ్యునల్‌లో ఫిర్యాదు: మీరు కోర్టుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. మీ డివిజన్ స్థాయిలో ఉండే (రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్) నే 'మెయింటెనెన్స్ ట్రిబ్యునల్' అధికారిగా ఉంటారు. అక్కడ దరఖాస్తు చేసుకోవాలి.

2. లాయర్ అవసరం లేదు: ఈ చట్టం కింద ఫిర్యాదు చేయడానికి లాయర్ ఉండాల్సిన అవసరం లేదు. వృద్ధులు నేరుగా వెళ్లి ఫిర్యాదు చేయవచ్చు లేదా ఏదైనా స్వచ్ఛంద సంస్థ ("ప్రభుత్వేతర సంస్థ") ద్వారా చేయించవచ్చు.

3. త్వరితగతిన తీర్పు: ఫిర్యాదు చేసిన 90 రోజుల్లోపు (రెవెన్యూ డివిజన్ అధికారి ) కేసును పరిష్కరించి తీర్పు ఇవ్వాలి.

4. ఇంట్లో నుండి గెంటేయడం: వృద్ధులను ఇంట్లో నుండి పంపేస్తే, వారిని తిరిగి అదే ఇంట్లో గౌరవంగా ఉంచేలా పోలీసులు మరియు అధికారులు చర్యలు తీసుకుంటారు.




# ఎంపీ, ఎమ్మెల్యేల పెన్షన్ల వెనుక ఉన్న అసలు నిజాలు

**(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)**

ఎంపీ, ఎమ్మెల్యేల పెన్షన్ల వెనుక ఉన్న అసలు నిజాలు ?కాని ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి.ఓ పి స్ (పాత పెన్షన్ విధానం) అనేది ఉద్యోగి పదవీ విరమణ తర్వాత హామీతో కూడిన నెలవారీ మొత్తాన్ని (ఖచ్చితమైన మొత్తం) అందించే ప్రభుత్వ పథకం, న్ పి స్ (నేషనల్ పెన్షన్ సిస్టమ్) అనేది మార్కెట్-ఆధారిత పెట్టుబడి పథకం, ఇక్కడ పదవీ విరమణ కార్పస్ అనేది పెట్టుబడి పనితీరుపై ఆధారపడి ఉంటుంది, ఇది ఉద్యోగులకు మరియు స్వయం ఉపాధి పొందుతున్న వారికి అందుబాటులో ఉంటుంది, దీనిలో పదవీ విరమణ తర్వాత హామీతో కూడిన మొత్తం ఉండదు.) వందల కోట్ల ఆస్తులున్న నాయకులు కూడా నెలకు వేలల్లో పెన్షన్ తీసుకోవడం 20-30 ఏళ్లు కష్టపడే ఉద్యోగులకు పెన్షన్ లేకపోవడం, కేవలం 5 ఏళ్లు పదవిలో ఉండే నాయకులకు జీవితకాల పెన్షన్ ఉండటంపై అసహనం వ్యక్తమవుతోంది. ప్రజాప్రతినిధుల (ఎంపీలు, ఎమ్మెల్యేలు) జీతభత్యాలు మరియు పెన్షన్ల విషయంలో మీరు వ్యక్తం చేసిన ఆందోళన ప్రస్తుతం సమాజంలో చాలా పెద్ద చర్చనీయాంశంగా ఉంది. ఎంపీ, ఎమ్మెల్యేల పెన్షన్ల వెనుక ఉన్న అసలు నిజాలు. సాధారణ ప్రభుత్వ ఉద్యోగులకు, రాజకీయ నాయకులకు పెన్షన్ విషయంలో ఉన్న ప్రధాన వ్యత్యాసాలు ఇవే: డబుల్ పెన్షన్ నిజామేనా: అవును, ఇది నిజం . ఒక వ్యక్తి గతంలో ఎమ్మెల్యేగా పనిచేసి, ఆ తర్వాత ఎంపీగా ఎన్నికైతే, అతను ఎమ్మెల్యే పెన్షన్ మరియు ఎంపీ పెన్షన్ రెండింటినీ పొందే అవకాశం ఉంది. అలాగే, ఒకటి కంటే ఎక్కువసార్లు గెలిస్తే, కొన్ని రాష్ట్రాల్లో ప్రతి టర్మ్‌కు అదనపు పెన్షన్ (ఇంక్రిమెంట్ రూపంలో) కూడా ఉంటుంది.

**సర్వీస్ కాలంతో సంబంధం లేదు:**

ప్రభుత్వ ఉద్యోగి కనీసం 10 నుండి 20 ఏళ్లు పనిచేస్తేనే పెన్షన్‌కు అర్హత సాధిస్తారు. కానీ, ఒక ఎమ్మెల్యే లేదా ఎంపీ ఒక్క రోజు పదవిలో ఉన్నా, వారు జీవితకాల పెన్షన్‌కు అర్హులవుతారు.

**జీతాల పెంపు :**

ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ (పి ర్ సి అనేది. వేతన సవరణ సంఘం అని అంటారు. ప్రభుత్వ ఉద్యోగుల జీతభత్యాలు, పెన్షన్లు, ఇతర అలవెన్సులను సవరించడానికి (పెంచడానికి) ఈ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. ).లేదా (డిఏ. అనేది డియర్‌నెస్.అలవెన్స్ )ద్రవ్యోల్బణం మరియు పెరుగుతున్న జీవన వ్యయాన్ని ఎదుర్కోవడంలో సహాయపడటానికి ఉద్యోగులకు చెల్లించే ఒక రకమైన భత్యం. ఇది ఉద్యోగుల కొనుగోలు శక్తి ద్రవ్యోల్బణంతో ప్రభావితం కాకుండా ఉండేలా చూసేందుకు, సాధారణంగా భారతదేశం వంటి దేశాల్లో అందించే ప్రాథమిక వేతనానికి జోడించిన భాగం.) పెరగడానికి ఏళ్ల తరబడి సమయం పడుతుంది. కానీ, ప్రజాప్రతినిధుల జీతాలను వారే అసెంబ్లీలో లేదా పార్లమెంట్‌లో బిల్లు పాస్ చేసుకుని పెంచుకునే అధికారం కలిగి ఉంటారు. ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి (ఓ పి స్. ప్రభుత్వ ఉద్యోగుల పాత పెన్షన్ స్కీమ్.వర్సెస్.పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ) ప్రభుత్వ ఉద్యోగులు ఆవేదన చెందడానికి ప్రధాన కారణం పాత పెన్షన్ స్కీమ్ (ఓ పి స్. పాత పెన్షన్ పథకం ) రద్దు కావడం: 1.-? న్ పి స్ (నేషనల్ పెన్షన్ సిస్టం 2004 తర్వాత చేరిన ఉద్యోగులకు పెన్షన్ గ్యారెంటీ లేదు. ఇది మార్కెట్ ఒడిదుడుకులపై ఆధారపడి ఉంటుంది. 2.- అన్యాయం అనే భావన: తమకు పెన్షన్ ఇవ్వడానికి నిధులు లేవని చెప్పే ప్రభుత్వాలు, నాయకులకు మాత్రం భారీగా పెన్షన్లు ఇవ్వడం "ద్వంద్వ ప్రమాణం" (డబల్ స్టాండర్డ్) అని ఉద్యోగుల వాదన. మార్పు దిశగా కొన్ని అడుగులు. కొన్ని రాష్ట్రాల్లో ఈ విధానంపై ప్రజల నుండి వ్యతిరేకత రావడంతో మార్పులు మొదలయ్యాయి. పంజాబ్ ఉదాహరణ : పంజాబ్ ప్రభుత్వం "ఒక్క ఎమ్మెల్యేకు ఒకే పెన్షన్" (వన్ ఎం ల్ ఏ -వన్ పెన్షన్) విధానాన్ని అమలులోకి తెచ్చింది. అంటే ఎన్నిసార్లు గెలిచినా ఒకే పెన్షన్ వస్తుంది. డబుల్ పెన్షన్ పొందే అవకాశం ఉన్న అతి నిరుపేద నాయకులు నాయకులు.. కె. చంద్రశేఖర్ రావు (కెసిఆర్): ఈయన గతంలో పలుమార్లు ఎమ్మెల్యేగా, ఎంపీగా, మరియు కేంద్ర మంత్రిగా పనిచేశారు. నిబంధనల ప్రకారం ఈయనకు రాష్ట్ర పెన్షన్ తో పాటు ఎంపీ పెన్షన్ కూడా వచ్చే అవకాశం ఉంది. నారా చంద్రబాబు నాయుడు: ఈయన గతంలో కేంద్ర రాజకీయాల్లో లేనప్పటికీ, ఒకవేళ భవిష్యత్తులో లేదా గతంలో ఉన్న పదవుల రీత్యా (ఎమ్మెల్యేగా సుదీర్ఘ కాలం) అత్యధిక పెన్షన్ పొందే వారిలో ఉంటారు. చిరంజీవి (మెగాస్టార్): ఈయన గతంలో ఎమ్మెల్యేగా మరియు రాజ్యసభ ఎంపీగా పనిచేశారు. సామాజిక మాధ్యమాల్లో మరియు కొన్ని వార్తా వీడియోల్లో ఈయన పేరు కూడా డబుల్ పెన్షన్ చర్చల్లో తరచుగా వినిపిస్తుంది. నడెండ్ల భాస్కర్ రావు : మాజీ ముఖ్యమంత్రి మరియు మాజీ ఎంపీ. ఈయన కూడా రెండు రకాల పెన్షన్లకు అర్హులు. టి.జి. వెంకటేష్: ఎమ్మెల్యేగా మరియు ఎంపీగా పనిచేశారు. ఇలాంటి పారిశ్రామికవేత్తలు/ధనవంతులైన నాయకులు కూడా పెన్షన్ తీసుకోవడంపై ప్రజల్లో విమర్శలు ఉన్నాయి. కోర్టుల్లో కేసులు : పలువురు సామాజిక కార్యకర్తలు ఈ డబుల్ పెన్షన్ విధానాన్ని సవాలు చేస్తూ కోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేశారు. గమనిక: రాజకీయ నాయకులకు పెన్షన్ అనేది వారి సేవకు గుర్తింపుగా ఇచ్చేది కాకుండా, అది ప్రజల పన్నుల డబ్బు అని, అందులో పారదర్శకత ఉండాలని మేధావులు అభిప్రాయపడుతున్నారు.




# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్, 11 ఫిబ్రవరి 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో బుధవారం జరుగుతున్న ఎన్నికల సందర్భంగా భద్రతా ఏర్పాట్లు, పోలింగ్ నిర్వహణ తీరును పరిశీలించేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట మున్సిపల్ పరిధిలో ఎన్నికలు జరుగుతున్న రెండు పోలింగ్ కేంద్రాలను కమిషనర్ సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. పోలింగ్ సిబ్బందితో మాట్లాడి ఎన్నికల నిర్వహణలో ఎదురవుతున్న ఇబ్బందులు, అవసరమైన సౌకర్యాలపై ఆరా తీశారు. అనంతరం ఘన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని మరో రెండు పోలింగ్ కేంద్రాలను కూడా ఆయన పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, సున్నిత ప్రాంతాల్లో తీసుకున్న భద్రతా చర్యలపై అధికారులను ప్రశ్నించి



సూచనలు చేశారు. ఎన్నికలు ఎలాంటి అంతరాయం లేకుండా ప్రశాంతంగా జరిగేలా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచాలని, చట్ట విరుద్ధ కార్యకలాపాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో శాంతిభద్రతలు కాపాడటం అత్యంత ముఖ్యమని, ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను కమిషనర్ ఆదేశించారు. అలాగే పోలింగ్ ముగిసే వరకు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్శనలో పోలీస్ కమిషనర్ వెంట ట్రైనీ ఐపీఎస్ అధికారి మనీషా నెహ్రా, ఏసీపీలు నర్సయ్య, భీం శర్మతో పాటు సంబంధిత పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయని, ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తగిన చర్యలు తీసుకుంటోందని అధికారులు తెలిపారు.



# ప్రభుత్వ ఆఫీసులో లంచం అడుగుతున్నారా? మీ పనిని కావాలనే ఆపుతున్నారా?




**(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)**

మీరు రేషన్ కార్డ్, పట్టాదారు పాస్ బుక్, లేదా ఇతర సర్టిఫికెట్ల కోసం వెళ్ళినప్పుడు అధికారులు డబ్బులు అడగడం లేదా నెలల తరబడి తిప్పించుకోవడం జరుగుతుంటే.. దానికి చెక్ పెట్టడానికి మీకు రెండు పవర్ ఫుల్ మార్గాలు ఉన్నాయి.

**(వాస్తవాలు):**

సేవా హక్కు చట్టం అంటే: పౌరులకు ప్రభుత్వ సేవలను సకాలంలో, పారదర్శకంగా, జవాబుదారీతనంతో అందించేలా ప్రభుత్వ అధికారులను బాధ్యులను చేసే చట్టం; ఇది అవినీతిని తగ్గించి, ప్రజలకు సేవలను అందుబాటులోకి తెస్తుంది. దీనిని ప్రజా సేవల హక్కు చట్టం (రైట్ టూ పబ్లిక్ సర్వీసెస్ యాక్ట్ - ర్ టీ పి స్ యాక్ట్) అని కూడా అంటారు, ఇది ప్రభుత్వ యంత్రాంగంలో జవాబుదారీతనం, పారదర్శకతను పెంచడానికి ఉద్దేశించబడింది. (ఉదా: క్యాస్ట్ సర్టిఫికెట్, డెత్ సర్టిఫికెట్) ఒక కాలపరిమితి ఉంటుంది. ఆ గడువులోపు పని చేయకపోతే సదరు అధికారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవచ్చు. అవినీతి నిరోధక చట్టం (ప్రెవేన్షన్ అఫ్ కరప్షన్ యాక్ట్): ప్రభుత్వ అధికారి లంచం అడగడం లేదా ఆశించడం శిక్షార్హమైన నేరం.

**పరిష్కారం (ది సొల్యూషన్):**


1. పై అధికారులకు ఫిర్యాదు: ముందుగా సదరు అధికారి కంటే పై స్థాయిలో ఉన్న అధికారికి (ఉదా: తహసీల్దార్ కాకపోతే రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ లేదా కలెక్టర్) లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయండి.

2. ఏసీబీ కి సమాచారం: ఎవరైనా లంచం అడిగితే, వారు అడిగిన మొత్తాన్ని ఇచ్చే ముందే అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులను సంప్రదించండి. వారు మీకు రసాయనం పూసిన నోట్లను ఇస్తారు, వాటిని ఇస్తుండగా అధికారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంటారు. 3. టోల్ ఫ్రీ నంబర్లు: 4. తెలంగాణ: 1064, 5. ఆంధ్రప్రదేశ్: 14400, ఈ నంబర్లకు ఫోన్ చేస్తే మీ వివరాలు గోప్యంగా ఉంచి చర్యలు తీసుకుంటారు.

# కాస్టింగ్ ద్వారా పోలింగ్ ప్రక్రియపై నిశిత పర్యవేక్షణ

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద





**వరంగల్, 11 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలో జరుగుతున్న పోలింగ్ ప్రక్రియను వెబ్‌కాస్టింగ్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద నిశితంగా పర్యవేక్షించారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వెబ్‌కాస్టింగ్ కంట్రోల్ రూమ్ నుంచి వర్ధన్నపేట, నర్సంపేట పట్టణాల్లో కొనసాగుతున్న పోలింగ్ పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని వర్ధన్నపేట, నర్సంపేట పట్టణాల్లో ఏర్పాటు చేసిన మొత్తం 80 పోలింగ్ కేంద్రాల కార్యకలాపాలను జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు రాష్ట్ర ఎన్నికల అధికారి కార్యాలయం కూడా ప్రత్యక్షంగా వెబ్‌కాస్టింగ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా ఆధునిక సాంకేతిక సదుపాయాలను సమర్థవంతంగా వినియోగిస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సజావుగా సాగేందుకు భద్రతా ఏర్పాట్లు, మౌలిక వసతులు, సిబ్బంది నియామకం తదితర అంశాల్లో పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ వివరించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, జిల్లా నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ సెక్యూరిటీ, సాఫ్ట్ స్కిల్స్‌పై మూడు వారాల శిక్షణ కార్యక్రమ ప్రారంభోత్సవం

### కేయూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో ఘనంగా ప్రారంభం



**హన్మకొండ, 11 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలోని కేయూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో 62 మంది యువ విద్యార్థినులను సురక్షితమైన, విజయవంతమైన భవిష్యత్తుకు సిద్ధం చేయాలనే లక్ష్యంతో సైబర్ సెక్యూరిటీ మరియు సాఫ్ట్ స్కిల్స్‌పై మూడు వారాల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్. రమణ హాజరై మాట్లాడారు. నేటి డిజిటల్ యుగంలో సైబర్ భద్రతపై అవగాహన ప్రతి విద్యార్థికి అత్యవసరమని, సాంకేతిక నైపుణ్యాలతో పాటు వ్యక్తిత్వ వికాసం కూడా సమానంగా అవసరమని ఆయన పేర్కొన్నారు. అదనపు ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ ఎం.డి. ఆసిమ్ ఇక్బాల్, అదనపు కంట్రోలర్, కాకతీయ విశ్వవిద్యాలయం మాట్లాడుతూ విద్యార్థినులు ఈ శిక్షణను పూర్తిగా వినియోగించుకొని తమ కెరీర్‌కు బలమైన పునాది వేసుకోవాలని సూచించారు. గౌరవ అతిథులుగా ఐసీటీ అకాడమీ సీనియర్ మేనేజర్ షేక్ పాషా, ట్రైనర్ బోధిసత్వ కుందు పాల్గొని సైబర్ సెక్యూరిటీ ప్రాముఖ్యత, డిజిటల్ ప్రపంచంలో ఎదురయ్యే ముప్పులు, వాటి నివారణ మార్గాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అలాగే కమ్యూనికేషన్, టీమ్ వర్క్, లీడర్‌షిప్ వంటి సాఫ్ట్ స్కిల్స్ అభివృద్ధి ఉద్యోగ అవకాశాల పెరుగుదలకు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎం. రేఖశ్రీ, డి. భాగ్యలక్ష్మి (అసిస్టెంట్ ప్రొఫెసర్లు), డా. పి. సంతోష్ కుమార్ (అసిస్టెంట్ ప్రొఫెసర్, ఈసీఈ, టీపీవో, ఎస్.పి.ఓ.సి) సమన్వయం చేస్తున్నారు. మూడు వారాల పాటు జరిగే ఈ శిక్షణలో సైబర్ సెక్యూరిటీపై సాంకేతిక పరిజ్ఞానంతో పాటు వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన సాఫ్ట్ స్కిల్స్‌పై ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. విద్యార్థినులలో సాంకేతిక నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం, ఉద్యోగ అవకాశాల పట్ల సిద్ధత పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. మహిళా సాధికారతకు సంస్థ కట్టుబడి ఉండి, విద్యార్థినుల భవిష్యత్తు అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలను మరింతగా నిర్వహించనున్నట్లు కళాశాల అధికారులు తెలిపారు.


## హన్మకొండ ట్రాఫిక్ ఆధ్వర్యంలో బస్ డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు




**హన్మకొండ, 11 ఫిబ్రవరి 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

నిన్న పర్వతగిరి ప్రాంతంలో జరిగిన పాఠశాల బస్సు ప్రమాదం నేపథ్యంలో వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు హన్మకొండ ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తమయ్యారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని పాఠశాల బస్సులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సీతారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పలు ప్రాంతాల్లో స్కూల్ బస్సులను ఆపి డ్రైవర్లకు బ్రెత్ అనలైజర్ పరీక్షలు నిర్వహించారు. అలాగే డ్రైవర్ల డ్రైవింగ్ లైసెన్సులు, వాహనాల రిజిస్ట్రేషన్ పత్రాలు, ఫిట్‌నెస్ సర్టిఫికేట్లు తదితర పత్రాలను పరిశీలించారు. డ్రైవర్లు విధి నిర్వహణ సమయంలో మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సీతారెడ్డి హెచ్చరించారు. విద్యార్థుల ప్రాణాలు అత్యంత విలువైనవని, డ్రైవర్ల నిర్లక్ష్యం ప్రాణాపాయానికి దారితీసే అవకాశముందని ఆయన తెలిపారు. అదేవిధంగా పాఠశాల యాజమాన్యాలు కూడా డ్రైవర్లపై నిరంతర పర్యవేక్షణ ఉంచాలని, వాహనాలు రోడ్డుపైకి వెళ్లే ముందు డ్రైవర్లు పూర్తిగా సజాగ్రత్తగా ఉన్నారో లేదో నిర్ధారించుకోవాలని సూచించారు. రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి తనిఖీలు కొనసాగిస్తామని, విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు.

## కేయూ కామర్స్ కళాశాలకు నూతన ప్రిన్సిపాల్‌గా ఆచార్య ఎస్. నరసింహ చారి నియామకం



**హన్మకొండ, 11 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం కామర్స్ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా, విభాగ అధిపతిగా ఆచార్య ఎస్. నరసింహ చారిని రెండు సంవత్సరాల కాలానికి నియమిస్తూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ప్రిన్సిపాల్‌గా ఉన్న ఆచార్య పి. అమరావేణి పదవీకాలం పూర్తి కావడంతో ఈ ఖాళీ ఏర్పడినట్లు విశ్వవిద్యాలయ వర్గాలు తెలిపాయి. ఆచార్య ఎస్. నరసింహ చారి విశ్వవిద్యాలయంలో పలు కీలక బాధ్యతలు నిర్వహించిన అనుభవం కలిగిన విద్యావేత్త. గతంలో పరీక్షల నియంత్రణాధికారిగా, అడ్మిషన్ల డైరెక్టర్‌గా, పీజీ కళాశాల ప్రిన్సిపాల్‌గా, టీజీ ఐసెట్ కన్వీనర్‌గా సేవలందించారు. ప్రస్తుతం విశ్వవిద్యాలయ ఇంటర్నల్ క్వాలిటీ అష్యూరెన్స్ సెల్ సంచాలకులుగాను బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ సందర్భంగా డీన్ ఆచార్య రాజేందర్ కట్ల, పాఠ్య ప్రణాళిక అధ్యక్షురాలు ఆచార్య పి. వరలక్ష్మి, మాజీ ప్రిన్సిపాల్ ఆచార్య పి. అమరావేణి, డాక్టర్ ప్రగతి, డాక్టర్ ఫణింద్ర, సహాయ రిజిస్ట్రార్ డాక్టర్ పృథ్వీరాజ్ వల్లాల, బోధన మరియు బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య నరసింహ చారిని అభినందించారు.

## కేయూలో పారా సిట్టింగ్ వాలీబాల్ రాష్ట్ర జట్టు ఎంపిక ట్రయల్స్ విజయవంతం




**హన్మకొండ, ఫిబ్రవరి 10, 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర పారా సిట్టింగ్ వాలీబాల్ జట్టును ఎంపిక చేయుటకు నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఎంపిక ట్రయల్స్ వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయంలో విజయవంతంగా నిర్వహించబడినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ట్రయల్స్‌కు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి సుమారు 60 మంది పారా క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. క్రీడాకారుల శారీరక సామర్థ్యం, సాంకేతిక నైపుణ్యం, ఆటపై అవగాహన, జట్టు సమన్వయం మరియు క్రమశిక్షణను ఆధారంగా చేసుకుని నిపుణులైన సెలెక్షన్ కమిటీ తుది జట్టును ఎంపిక చేసింది. ఈ ఎంపిక ట్రయల్స్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తూ 14వ జాతీయ పారా సిట్టింగ్ వాలీబాల్ చాంపియన్‌షిప్--2026లో పాల్గొననున్నారు. ఈ జాతీయ స్థాయి పోటీలు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం మీరట్ నగరంలోని మీరట్ కాలేజీలో ఫిబ్రవరి 25 నుంచి 28 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పారాలింపిక్ కమిటీ కార్యనిర్వహక సభ్యులు, పారా వాలీబాల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అధ్యక్షులు సింగారపు బాబు మాట్లాడుతూ, పారా క్రీడాకారులకు సమాన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర స్థాయి ట్రయల్స్ నిర్వహించినట్లు తెలిపారు. తెలంగాణ జట్టు జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబరుస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి కాకతీయ విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ ప్రొఫెసర్ వై. వెంకయ్య, డిసేబుల్డ్ సెల్ డైరెక్టర్ డా. అజ్మీర రాజు, పారా క్రీడల సంఘ ప్రతినిధులు, కోచ్‌లు, సాంకేతిక నిపుణులు మరియు క్రీడాభిమానులు హాజరై క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఎంపికైన క్రీడాకారులకు జాతీయ పోటీలకు ముందు ప్రత్యేక శిక్షణ శిబిరాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం పిలుపు



**హన్మకొండ, 11 ఫిబ్రవరి 2026 (జై భీమ్ న్యూస్)**

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) -- సిపిఎం నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బుధవారం 50వ డివిజన్ జూలైవాడ మెయిన్ కూడలి వద్ద సిపిఎం డివిజన్ కమిటీల ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పొట్లపల్లి రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ఆటో యూనియన్ జిల్లా నాయకులు దేవర సంపత్ మాట్లాడుతూ, 50, 49 డివిజన్ల పరిధిలోని బిల్డింగ్ రంగ కార్మికులు, ఆటో కార్మికులు, కార్పెంటర్లు, రోజువారి కూలీలు సహా అన్ని వర్గాల కార్మికులు బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శులు, పార్టీ సభ్యులు, కేవీపీఎస్ జిల్లా నాయకులు సిరిమల్ల సుభద్ర, ఎండీ రజియా, తుపాకుల మమత, భారతి, రజిత, మౌనిక, అంజయ్య, సుదర్శన్, సంపత్ సుగుణ, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ ఫేక్ కాల్స్‌పై కమలాపూర్ పోలీసుల హెచ్చరిక




**కమలాపూర్, 11 ఫిబ్రవరి 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

కమలాపూర్ మండలంలో సైబర్ క్రైమ్ నేరగాళ్లు పోలీసు అధికారుల పేరుతో ఫేక్ కాల్స్ చేసి ప్రజలను బెదిరిస్తూ డబ్బులు డిమాండ్ చేస్తున్న ఘటనలు వెలుగులోకి వచ్చాయని కమలాపూర్ ఎస్.హెచ్.ఓ. పి. నవీన్ తెలిపారు. 923198734620, o923456364619 నంబర్లతో పాటు ఇదే సిరీస్‌కు చెందిన ఇతర నంబర్ల నుంచి కాల్ చేసి, "మీ కుమారుడు లేదా కుమార్తెను అరెస్ట్ చేశాం" అని చెప్పి డబ్బులు పంపాలని ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. ఇప్పటికే కమలాపూర్ గ్రామ సర్పంచ్‌తో సహా పలువురు ఈ తరహా కాల్స్ అందుకున్నట్లు పోలీసులకు ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఇవి పూర్తిగా సైబర్ నేరగాళ్లు చేస్తున్న ఫేక్ కాల్స్ మాత్రమేనని, దేశంలో "డిజిటల్ అరెస్ట్" అనే విధానం లేదా చట్టం ఏదీ లేదని పోలీసులు స్పష్టం చేశారు. ప్రజలు ఇటువంటి కాల్స్‌కు భయపడకుండా స్పందించవద్దని, అనుమానాస్పద కాల్స్ వచ్చిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి సైబర్ నేరాల నుంచి జాగ్రత్త పడాలని ఎస్.హెచ్.ఓ. పి. నవీన్ కోరారు.

## జాతీయ సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపు

### వేయి స్తంభాల దేవాలయం నుంచి కాజీపేట వరకు బైక్ ర్యాలీ




**హన్మకొండ, ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్**

ఈ నెల 12న దేశవ్యాప్తంగా కార్మిక వర్గం పిలుపునిచ్చిన జాతీయ సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ పిలుపునిచ్చారు. సమ్మెకు మద్దతుగా అన్ని కార్మిక సంఘాలతో కలిసి బుధవారం హనుమకొండలోని వేయి స్తంభాల దేవాలయం నుంచి కాజీపేట రైల్వే స్టేషన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కాజీపేట రైల్వే స్టేషన్ వద్ద మీడియాతో మాట్లాడుతూ ఆయన పలు అంశాలు వెల్లడించారు. దేశంలోని వ్యాపార సముదాయాలు, ఫ్యాక్టరీలు, కార్మికులు, ఉద్యోగులు స్వచ్ఛందంగా బంద్ పాటిస్తూ సమ్మెలో పాల్గొనాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక లోకానికి అనుకూలమైన విధానాలు అమలు చేయడంలో విఫలమైందని, కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని విమర్శించారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను దెబ్బతీయాలని కేంద్రం యోచిస్తోందని పేర్కొన్నారు. తక్కువ వేతనాలు, యూనియన్ హక్కుల పరిమితి వంటి అంశాలు కొత్త కార్మిక చట్టాల్లో ఉన్నాయని ఆయన తెలిపారు. కార్మికులు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్టీయూ హనుమకొండ జిల్లా కన్వీనర్ నాయిని రవి, నాయకులు కాటపూర్ రాజు, రఘు, అరుణ్ కుమార్, రవి, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్, ఉప్పలయ్య, చక్రపాణి, కారు ఉపేందర్, ఏఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు సారంగపాణి, రాజు గౌడ్, ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షులు రాజేందర్, ఏఐసీటీయూ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు, ఎంఏటీఏడీయూ అధ్యక్షులు ఈసంపెల్లి సంజీవ, శ్రీధర్ రెడ్డి, బాబు, జయరాం, పేయింటర్ సంఘం జిల్లా అధ్యక్షులు రాజారపు రాజు, చిరు వ్యాపారుల సంఘం ఎండీ ఇస్మాయిల్, టీబీఎస్ఆర్.కే.పీ శివకుమార్, భిక్షపతి, జీడబ్ల్యూఎంసీ భిక్షపతి, ధర్మరాజు, రామ్మూర్తి, ప్రతాపరుద్ర ఆటో యూనియన్ నర్సింగ్, హోటల్ వర్కర్స్ యూనియన్ ఆల్ఫా, గౌరవ అధ్యక్షులు బాబు రావు తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్‌తో పచ్చి అబద్ధాలు చెప్పించారు: షర్మిల ఫైర్

**విజయవాడ, జై భీమ్ న్యూస్**

రాష్ట్ర బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా గవర్నర్ చేసిన ప్రసంగం పూర్తిగా డొల్లగా, అవాస్తవాలు, కల్పితాలతో నిండి ఉందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. ఎన్నికల మ్యానిఫెస్టోకు కొన్ని మెరుగులు దిద్ది చదివినట్లుగా ఉందని, రాష్ట్ర అభివృద్ధిపై కూటమి ప్రభుత్వానికి ఎలాంటి దశ, దిశ లేదని ఆమె ఎద్దేవా చేశారు. 19 నెలల పాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే గవర్నర్‌తో పచ్చి అబద్ధాలు చెప్పించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వానికి పాలనపై విజన్ గానీ, విజ్ఞత గానీ లేవని, సుపరిపాలన, సమతూకం మచ్చుకైనా కనిపించడం లేదని దుయ్యబట్టారు. సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్ అయ్యాయని షర్మిల విమర్శించారు. రూ. 33 వేల కోట్లతో వాటిని అమలు చేస్తున్నామని చెప్పడం పూర్తిగా బూటకమని అన్నారు. నిరుద్యోగులకు నెలకు రూ. 3 వేలు ఇస్తామన్న నిరుద్యోగ భృతి హామీ అడ్రస్ లేకుండా పోయిందని, తల్లికి వందనం కింద 20 లక్షల మంది విద్యార్థులను, అన్నదాత సుఖీభవ కింద 40 లక్షల మంది రైతులను మోసం చేశారని ఆరోపించారు. మెగా డీఎస్సీని దగా డీఎస్సీగా మార్చారని, గోడ క్యాలెండర్లు మారుతున్నా జాబ్ క్యాలెండర్ మాత్రం రావడం లేదని విమర్శించారు.

# సెంట్ జాన్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ మైత్రి స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు

## ఘనంగా నిర్వహించిన నర్సింగ్ విద్యార్థుల ఫేర్‌వెల్ వేడుకలు

**హసన్‌పర్తి, 11 ఫిబ్రవరి 2026 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం యెల్లాపూర్ గ్రామంలో ఉన్న సెంట్ జాన్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ -- మైత్రి స్కూల్ ఆఫ్ నర్సింగ్ ఆధ్వర్యంలో ఫీనిక్స్ బ్యాచ్ విద్యార్థుల ఫ్రెషర్స్, ఫేర్‌వెల్ గ్రాండ్ సెలబ్రేషన్ కార్యక్రమం శనివారం ఉదయం ఘనంగా నిర్వహించబడింది. విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, ఆహ్వానితుల సమక్షంలో కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ నర్సింగ్ వృత్తి సమాజానికి అత్యంత అవసరమైన సేవా రంగమని, విద్యార్థులు తమ వృత్తి జీవితంలో నిబద్ధత, క్రమశిక్షణ, సేవాభావంతో ముందుకు సాగాలని సూచించారు. వైద్య రంగంలో సేవ చేసే వారికి ప్రజల ఆరోగ్యం పట్ల బాధ్యత ఎక్కువగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమ ప్రారంభంలో డాక్టర్ ఝాన్సీ రాణి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన నిర్వహించగా, ప్రత్యేక ఆహ్వానితురాలిగా పాల్గొన్న డాక్టర్ స్వప్నారావు (కాస్మటాలజీ) విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, నర్సింగ్ రంగంలో కొత్త సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాలను అలవర్చుకోవడం అవసరమని, నిరంతర అభ్యాసంతోనే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. కాలేజ్ ఛైర్మన్ పంజాల శంకరయ్య మాట్లాడుతూ నర్సింగ్ విద్యార్థులు సేవా భావంతో పనిచేస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. విద్యతో పాటు క్రమశిక్షణ, మానవత్వం, బాధ్యతాయుత వైఖరి కూడా ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. కాలేజ్ విద్యార్థులు చదువులోనే కాకుండా సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాల్లోనూ ప్రతిభ కనబరచడం ఆనందదాయకమని తెలిపారు. మేనేజింగ్ డైరెక్టర్ పంజాల స్నేహిల్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాలేజ్ అభివృద్ధికి సహకరిస్తున్న అధ్యాపకులు, సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో భాగంగా ఫ్రెషర్స్‌కు స్వాగతం పలుకుతూ సీనియర్ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఫేర్‌వెల్ సందర్భంగా అవుట్‌గోయింగ్ బ్యాచ్ విద్యార్థులను సత్కరించి, వారికి జ్ఞాపికలు అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, పాటలు, వినోదాత్మక కార్యక్రమాలు పాల్గొన్న వారిని ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రతిభకు అతిథులు ప్రశంసలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చివరగా విద్యార్థుల భవిష్యత్ విజయాలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్యక్రమం ముగిసింది.




# ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు ఏఐఎఫ్‌డిఎస్ మద్దతు

**హైద్రాబాద్, 11 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**



ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఎ.ఐ.ఎఫ్.డి.ఎస్) తెలంగాణ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున తెలిపారు. బుధవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్లు, విద్యుత్ సవరణ చట్టం--2025, విత్తన సవరణ బిల్లు, వివిధ రంగాల్లో విదేశీ పెట్టుబడుల అనుమతి వంటి నిర్ణయాలను రద్దు చేయాలని కోరారు. అలాగే జాతీయ విద్యా విధానం--2020ను రద్దు చేసి, యూజీసీ సమానత్వ మార్గదర్శకాలు అమలు చేయాలని, కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 10 శాతం నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, ప్రజాసంఘాలు సమ్మెలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని గడ్డం నాగార్జున పిలుపునిచ్చారు. ప్రజా వ్యతిరేక విధానాలు రద్దు చేసే వరకు ప్రజా ఉద్యమాలు కొనసాగుతాయని హెచ్చరించారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పి.డి.ఎస్.యు. సంపూర్ణ మద్దతు

### పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు




**హన్మకొండ, 11 ఫిబ్రవరి 2026 (జై భీమ్ న్యూస్)**

దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు.) సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు తెలిపారు. బుధవారం కాకతీయ యూనివర్సిటీ గెస్ట్ హౌస్‌లో పి.డి.ఎస్.యు. ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ పెట్టుబడిదారుల చేతుల్లో కీలుబొమ్మగా మారి కార్మికులు, కర్షకులు, విద్యార్థులు మరియు ప్రజలకు వ్యతిరేకంగా విధానాలు అమలు చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో కార్మిక వర్గం దశాబ్దాల క్రితం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మికుల హక్కులను హరించుతున్నదని విమర్శించారు. అలాగే కార్మిక, వ్యవసాయ, విద్య, ఇన్సూరెన్స్ రంగాలకు సంబంధించిన చట్టాలను కేంద్రం ఏకపక్షంగా మార్చుతూ భారత ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీస్తున్నదని పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేక చర్యలను విరమించుకొని, రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రదించకుండా పార్లమెంట్‌లో ఏకపక్షంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు, విద్యుత్ సవరణ బిల్లు, విత్తన సవరణ చట్టం, విబిజి రాంజీ స్కీమ్‌లను నిలిపివేసి పాత చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దేశ కార్మికులు, రైతులతో కలిసి విద్యార్థి లోకాన్ని సంఘటితం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ రోజు జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా పి.డి.ఎస్.యు. శ్రేణులు, విద్యార్థులు క్రియాశీలకంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. వరంగల్--హన్మకొండ జిల్లా అధ్యక్షులు బోయినపల్లి అజయ్, కె.యు. ప్రధాన కార్యదర్శి వి. కావ్య, ఉపాధ్యక్షులు పి. అనూష, సహాయ కార్యదర్శి గణేష్, జిల్లా కోశాధికారి షరీఫా, యాదగిరి, స్వాతి, హర్షిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ నరసింహ చారికి మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ శుభాకాంక్షలు



**హన్మకొండ, 11 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీలో కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ మరియు ప్రిన్సిపల్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ నరసింహ చారిని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ కాకతీయ యూనివర్సిటీ ఇన్‌చార్జి డాక్టర్ వడ్డేపల్లి మధు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆయన ప్రొఫెసర్ నరసింహ చారికి కొత్త బాధ్యతల్లో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మంద వీరస్వామి, ఫీడ్ ఎస్‌యూ రాష్ట్ర నాయకులు బొక్కల నరసింహారావు, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు కుమ్మరి శ్రీనాథ్, రొడ్డ రాంబాబు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ పోలీస్ కమిషనర్‌ను ఆకర్షించిన హరిత పోలింగ్ కేంద్రం



**వరంగల్, 11 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన హరిత పోలింగ్ కేంద్రం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, ప్రకృతి హిత పదార్థాలతో అందంగా అలంకరించిన ఈ పోలింగ్ కేంద్రాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం కమిషనర్ మాట్లాడుతూ, హరిత పోలింగ్ కేంద్రాన్ని పెండ్లి పందిరిని తలపించేలా అందంగా అలంకరించడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. ఓటర్లకు ఆకర్షణీయంగా ఉండే విధంగా చేసిన అలంకరణ ప్రజల్లో ఓటు హక్కు వినియోగంపై అవగాహన పెంచడంలో కూడా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో భద్రతా ఏర్పాట్లు, ఓటర్లకు కల్పించిన సౌకర్యాలు, సిబ్బంది నిర్వహణ వంటి అంశాలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. హరిత పోలింగ్ కేంద్రం వద్ద పోలీస్ కమిషనర్ ఇతర పోలీస్ అధికారులతో కలిసి ఫోటోలు దిగారు. ఈ పోలింగ్ కేంద్రం అలంకరణను చూసిన స్థానిక ప్రజలు, ఓటర్లు కూడా ప్రశంసలు వ్యక్తం చేశారు. పర్యావరణానికి హాని కలగకుండా ఎన్నికల నిర్వహణకు ఇలాంటి వినూత్న ప్రయత్నాలు మంచి సందేశాన్ని ఇస్తాయని అధికారులు తెలిపారు. మొత్తానికి, వర్ధన్నపేటలో ఏర్పాటు చేసిన హరిత పోలింగ్ కేంద్రం ఎన్నికల వేళ ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, ఓటర్లను ఆకట్టుకుంటోంది.

# సర్వే నెంబర్ల ప్రకారం కుంటపల్లి గ్రామ హద్దులు నిర్ణయించాలి

### ఎంఆర్‌ఓ రాజ్ కుమార్‌కీ గ్రామ పాలకవర్గం వినతి అందజేత




**సంగెం, 11 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

కుంటపల్లి గ్రామానికి సంబంధించిన భూముల సర్వే నెంబర్ల ప్రకారం గ్రామ హద్దులను స్పష్టంగా గుర్తించి అధికారికంగా నిర్ణయించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ పెంతల సువర్ణ, గ్రామ పాలకవర్గం ఆధ్వర్యంలో తీర్మానం చేయబడింది. ఈ మేరకు గ్రామానికి సంబంధించిన పాత రికార్డులు, ఆధార పత్రాలు సమర్పిస్తూ తహసిల్దార్ రాజ్ కుమార్ కి వినతిపత్రం అందజేశారు. గ్రామ ప్రజల ప్రయోజనాల దృష్ట్యా గ్రామ హద్దులు స్పష్టంగా నిర్ణయించబడకపోవడం వల్ల భూ వివాదాలు తలెత్తే అవకాశాలు ఉన్నాయని, భవిష్యత్తులో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడంలో కూడా ఇబ్బందులు ఏర్పడే పరిస్థితులు ఉంటాయని గ్రామ నాయకులు తెలిపారు. అందువల్ల సంబంధిత రెవెన్యూ అధికారులు సర్వే నెంబర్ల ఆధారంగా గ్రామ హద్దులను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెంతల సువర్ణ మాట్లాడుతూ గ్రామ ప్రజల హక్కులు రక్షించబడే విధంగా హద్దుల నిర్ధారణ అవసరమని, గ్రామ అభివృద్ధికి ఇది కీలకమని తెలిపారు. ఉప సర్పంచ్ ఎనబోతుల గోవర్ధన్ కూడా గ్రామానికి సంబంధించిన భూ రికార్డులు సమగ్రంగా పరిశీలించి త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు రౌతు లక్ష్మయ్య, కావటి వెంకటయ్య, వార్డు మెంబర్ చిర్ర దేవమ్మ పాల్గొన్నారు. అలాగే గ్రామ విద్యావంతులు రౌతు కోటేశ్వర్, జున్న చేరలు, గ్రామ పార్టీ అధ్యక్షుడు పెంతల ప్రతాప్ పాల్గొని గ్రామ హద్దుల నిర్ధారణపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఇంకా గ్రామ నాయకులు యార బాలకృష్ణ, నేరెళ్ల రమేష్, పొలాబోయిన పైడి, గుండాల రాజు, ఎనబోతుల వెంకన్న, మాడిచెట్టి వీరస్వామి, సాంబరాజు, మినుముల రాజు, గాజ ఇంద్రయ్య, దద్దు రమేష్, ఎనబోతుల అనిల్, చిర్ర ప్రశాంత్, చిర్ర కృష్ణ తదితరులు హాజరై గ్రామానికి సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గ్రామ హద్దుల నిర్ధారణ జరిగితే భూ వివాదాలు తగ్గడంతో పాటు గ్రామ అభివృద్ధి పనులు సులభంగా అమలు చేయడానికి మార్గం సుగమమవుతుందని గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు.

# థాయ్‌లాండ్‌లో స్కూల్లోకి జొరబడి విద్యార్థులు, టీచర్లపై కాల్పులు

### సోంఖ్లా ప్రావిన్స్‌లో ఘటన.. ఒకరి మృతి
### నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
### 18 సంవత్సరాల వ్యక్తి కాల్పులకు తెగబడ్డాడని వెల్లడి

**థాయ్‌లాండ్, జై భీమ్ న్యూస్**

థాయ్‌లాండ్‌లో ఒక దుండగుడు స్కూల్‌లోకి జొరబడి విద్యార్థులు, ఉపాధ్యాయులపై తుపాకీతో కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, ఇద్దరు గాయపడ్డారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, థాయ్‌లాండ్‌లోని సోంఖ్లా ప్రావిన్స్‌లో ఈ ఘటన జరిగింది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పాఠశాలలో దుండగుడు బంధించిన విద్యార్థులు, ఉపాధ్యాయులను పోలీసులు రక్షించారు. నిందితుడు 18 సంవత్సరాల కుర్రాడు అని, అతడు పలుమార్లు తన తుపాకీతో కాల్పులకు తెగబడ్డాడని ఒక పోలీసు అధికారి వెల్లడించారు. నిందితుడు తుపాకీతో ఫటోంగ్ ప్రధాన్ ఖిరివాట్ పాఠశాలలోకి ప్రవేశించి కాల్పులు జరిపాడని తెలిపారు. కాగా, 2022లో ఒక మాజీ పోలీసు అధికారి తుపాకీ, కత్తితో దాడి చేయడం వల్ల ఒక నర్సరీ స్కూల్లో 22 మంది పిల్లలు సహా 36 మంది చనిపోయారు.

# పేద ఆడబిడ్డలకు అండగా ప్రభుత్వం: ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

### రూ.1.59 కోట్ల విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ
### హనుమకొండ, కాజీపేట మండలాల లబ్ధిదారులకు చేయూత


**హన్మకొండ, 11 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**





పేద కుటుంబాల్లో ఆడబిడ్డల పెళ్లిళ్లు భారం కాకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాలు ఎంతో సహాయకరంగా నిలుస్తున్నాయని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం హనుమకొండ గోకుల్ నగర్‌లోని అంబేద్కర్ భవన్‌లో హనుమకొండ మరియు కాజీపేట మండలాలకు చెందిన లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మొత్తం 159 మంది లబ్ధిదారులకు సుమారు రూ.1,59,18,444 విలువైన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆడబిడ్డల వివాహాల కోసం తల్లిదండ్రులు అప్పుల పాలవకుండా చేయడమే ప్రభుత్వ ప్రధాన ఆశయమని అన్నారు. గతంలో పెళ్లిళ్ల కోసం పేదలు ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా ఆర్థిక సాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి అర్హుడికి రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడిన ఎమ్మెల్యే, ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, మండల స్థాయి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా వరంగల్ శ్రీ భద్రకాళీ దేవస్థానంలో ఘనంగా మహారుద్రయాగం ప్రారంభం





**వరంగల్, 11 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

వరంగల్ మహానగరంలోని చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఐదు రోజుల పాటు నిర్వహించబడే మహారుద్రయాగం ఈ రోజు అత్యంత వైభవోపేతంగా ప్రారంభమైంది. ఆలయ ప్రాంగణం పూజా కార్యక్రమాలు, వేద మంత్రోచ్చారణలు, భక్తుల రద్దీతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. వరంగల్‌కు చెందిన ప్రముఖ న్యాయవాది చంద్రపాటి చిదంబరనాథ్ శర్మ దంపతుల ఆధ్వర్యంలో ఈ మహారుద్రయాగం నిర్వహించబడుతోంది. యాగ ప్రారంభ కార్యక్రమంలో వేద పండితులు శాస్త్రోక్తంగా గణపతి పూజ, పుణ్యాహవాచనం, కలశస్థాపన, రుద్రహోమం వంటి పూజలను నిర్వహించారు. ప్రత్యేకంగా మహాశివరాత్రి సందర్భంగా శివపార్వతుల అనుగ్రహం లభించాలనే ఆకాంక్షతో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై యాగంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ప్రముఖులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర జ్యూవెల్లరీ వెరిఫికేషన్ అధికారి మరియు బాసర జ్ఞానసరస్వతీ అమ్మవారి దేవాలయ కార్యనిర్వహణాధికారి కట్టా అంజనీదేవి ఆలయానికి విచ్చేసి మహారుద్రయాగంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆమెతో పాటు పలువురు అధికారులు, భక్తులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. మహారుద్రయాగం ఐదు రోజుల పాటు కొనసాగుతుందని, ఈ కాలంలో ప్రతిరోజు ఉదయం మరియు సాయంత్రం ప్రత్యేక హోమాలు, అభిషేకాలు, ఆలయ సేవలు నిర్వహించనున్నట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. భక్తుల కోసం తగిన ఏర్పాట్లు చేసినట్లు, దర్శనం సజావుగా సాగేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించడంతో పాటు భక్తులకు తాగునీరు, ప్రసాదం, క్యూలైన్ల నిర్వహణ వంటి సౌకర్యాలను ఏర్పాటు చేశారు. భక్తులు శాంతియుతంగా కార్యక్రమాలలో పాల్గొని ఆలయ సంప్రదాయాలను పాటించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# సిద్ధరామయ్య తన మాటను నిలబెట్టుకుంటారు

**నాయకత్వ మార్పుపై డీకే శివకుమార్ సోదరుడు**
**సిద్ధరామయ్య తన మాట నిలబెట్టుకుంటారని భావిస్తున్నామని వ్యాఖ్య**
**ఇప్పటికే ఆలస్యమైనప్పటికీ మాట నిలబెట్టుకోవాలన్న డీకే సురేశ్**
**పదేపదే నాయకత్వ మార్పు గురించి ప్రశ్నించవద్దన్న సిద్ధరామయ్య**

**కర్ణాటక, జై భీమ్ న్యూస్**



కర్ణాటక కాంగ్రెస్‌లో సంక్షోభం తీవ్రమవుతున్నట్లుగా కనిపిస్తోంది. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సోదరుడు, మాజీ ఎంపీ డీకే సురేశ్ ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. సిద్ధరామయ్య తన మాట నిలబెట్టుకుంటారని భావిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి మార్పు అంశంపై గత కొంతకాలంగా కర్ణాటకలో చర్చ జరుగుతోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో డీకే సురేశ్ ఈ అంశంపై స్పందించారు. ఇప్పటికే ఆలస్యమైందని, అయినప్పటికీ సిద్ధరామయ్య మాటను నిలబెట్టుకుంటారని తాము విశ్వసిస్తున్నామని అన్నారు. మరోవైపు, నాయకత్వ మార్పునకు సంబంధించిన ప్రశ్నలపై, డీకే సురేశ్ ప్రకటనపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందిస్తూ, మీడియా పదేపదే ఒకే ప్రశ్న అడగకూడదని అన్నారు. అధిష్ఠానం నిర్ణయం ఏదైనా తాను, డీకే శివకుమార్ ఇద్దరం కట్టుబడి ఉండాల్సిందేనని అన్నారు. నిర్ణయాన్ని అధిష్ఠానానికే వదిలేస్తున్నట్లు చెప్పారు. మీడియా ఇతర అంశాలను పక్కనపెట్టి పదేపదే నాయకత్వ మార్పు గురించి ప్రశ్నిస్తోందని సిద్ధరామయ్య అసహనం వ్యక్తం చేశారు. నాయకత్వ మార్పు గురించి ఎందుకు మాట్లాడుతున్నారని, అలాంటి ప్రకటనలు చేస్తున్న వారిని అడగాలని సూచించారు. ఎమ్మెల్యేలు న్యూజిలాండ్, ఆస్ట్రేలియా దేశాలకు వారి సొంత ఖర్చులతో వెళుతున్నారని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. త్వరలో బడ్జెట్ తేదీని ప్రకటిస్తామని అన్నారు. ఢిల్లీలో ఉన్న డీకే శివకుమార్ నాయకత్వ మార్పు అంశంపై మాట్లాడుతూ, ముఖ్యమంత్రి, తాను ఏం మాట్లాడుకున్నామో తమకు తెలుసని, ఆ విషయాలు తర్వాత మాట్లాడుకుందామని పేర్కొన్నారు. సిద్ధరామయ్య తన మాటను నిలబెట్టుకోవాలని మీ సోదరుడు డీకే సురేశ్ అన్నారు కదా అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, డీకే శివకుమార్ స్పందిస్తూ, కాలమే సమాధానం చెబుతుందని అన్నారు.

# పరకాలలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**80.16 శాతం ఓటింగ్ నమోదు**

**హన్మకొండ, 11 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లాలోని పరకాల మున్సిపాలిటీలో 22 వార్డు స్థానాలకు బుధవారం నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మున్సిపాలిటీ పరిధిలోని 44 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటింగ్ కొనసాగింది. మొత్తం 26,784 మంది ఓటర్లలో 21,469 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 80.16 శాతం పోలింగ్ నమోదైనట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. ఉదయం 9 గంటల వరకు 2,589 మంది (9.67%), ఉదయం 11 గంటల వరకు 5,904 మంది (22.04%), మధ్యాహ్నం 1 గంట వరకు 14,333 మంది (53.51%), మధ్యాహ్నం 3 గంటల వరకు 18,789 మంది (70.15%) ఓటు వేశారు. సాయంత్రం 5 గంటలకు పోలింగ్ శాతం 80.16కి చేరింది. మున్సిపాలిటీలో 13 వార్డులను సమస్యాత్మకంగా గుర్తించి, వాటి పరిధిలోని 26 పోలింగ్ కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్లను నియమించడంతో పాటు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వంద శాతం వెబ్‌కాస్టింగ్ నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ పరకాల పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. వెలమవాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ఎన్. రవితో కలిసి పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే రాజిపేటలోని ప్రాథమిక పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో అధికారులు వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆర్డీవో డాక్టర్ కన్నం నారాయణ, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో రవీందర్ తదితర అధికారులు పాల్గొన్నారు. రెండో సాధారణ మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు కె. శివకుమార్ నాయుడు ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు మరియు పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ ప్రక్రియపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులు మరియు ఎన్నికల సామగ్రిని పటిష్ట పోలీస్ బందోబస్తు మధ్య పరకాలలోని గణపతి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌కు తరలించారు. 22 వార్డులకు సంబంధించిన ఓట్ల లెక్కింపు ఈ నెల 13న అదే కేంద్రంలో నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

# కష్టసమయంలో తోడుగా నిలిచిన స్నేహం

**అంబాల 2005-06 పూర్వ విద్యార్థుల మానవత్వం హృదయాలను కదిలించింది**

**కమలాపూర్, అంబాల, 11 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**



జీవితంలో చాలా బంధాలు కాలక్రమేణా దూరమవుతాయి. పాఠశాల ముగిసిన తర్వాత స్నేహితులు ఒక్కో దారి పడతారు. కానీ కొంతమంది హృదయాల్లో మాత్రం ఆ జ్ఞాపకాలు, ఆ అనుబంధం ఎప్పటికీ చెరిగిపోవు. కష్టసమయంలో ఆ జ్ఞాపకాలు మళ్లీ చేతులు కలిపి ఒకరికొకరు బలం అవుతాయి. అంబాల గ్రామంలో చోటుచేసుకున్న ఒక సంఘటన అలాంటి నిజమైన స్నేహబంధానికి హృదయాన్ని హత్తుకునే ఉదాహరణగా నిలిచింది. కమలాపూర్ మండలం అంబాల గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005--06 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు, దాదాపు రెండు దశాబ్దాల కాలం గడిచినా తమ స్నేహాన్ని మరచిపోలేదు. తమతో కలిసి చదివిన సహాధ్యాయినైన మమత కుటుంబంలో ఒకరు అకస్మాత్తుగా మరణించడంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ వార్త తెలుసుకున్న స్నేహితుల హృదయాలు కరిగిపోయాయి. “ఆమె బాధలో ఒంటరిగా ఉండకూడదు... మనం ఉన్నాం అని చెప్పాలి...” అన్న ఒక్క ఆలోచనే అందరినీ ఒక తాటిపైకి తెచ్చింది. ఎలాంటి ప్రచారం లేకుండా, ఎవరూ చెప్పకుండానే ఒక్కొక్కరు ముందుకు వచ్చి తమ వంతు సహాయం అందించారు. ఎవరి స్థోమత ఎంత ఉందో అంత ఇచ్చారు... కానీ అందరి హృదయం మాత్రం ఒక్కటే -- స్నేహితురాలి కన్నీరు తుడవాలి అన్న సంకల్పం. గోల్కొండ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో శివరాత్రి తిరుపతి, చింతం సాంబరాజు, గోల్కొండ శ్రీకాంత్, బొల్లెడ శ్రీనివాస్ తదితరులు ఈ సహాయ కార్యక్రమాన్ని ముందుండి నిర్వహించారు. అదే బ్యాచ్‌కు చెందిన అనేక మంది స్నేహితులు తమ వంతు విరాళం అందించి, మాటలతో ఓదార్చి, ధైర్యం చెప్పి మమత కుటుంబానికి అండగా నిలిచారు. ఆ రోజు అందించిన సహాయం కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాదు... అది ఒక నమ్మకం, ఒక ధైర్యం, ఒక మనసు. “నీకు మేమున్నాం” అనే మాట వినగానే మమత కళ్లలో కమ్ముకున్న కన్నీళ్లు అక్కడున్న ప్రతి ఒక్కరి మనసును కదిలించాయి. ఈ సంఘటన చూసిన గ్రామస్థులు భావోద్వేగంగా మాట్లాడుతూ, “ఇదే నిజమైన స్నేహం... ఇదే మానవత్వం. కాలం గడిచినా బంధం మారకుండా ఉండటం అరుదు. ఈ పిల్లలు చూపించిన ఉదాహరణ అందరికీ ఆదర్శం,” అని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ, “మేమంతా కలిసి చదివిన రోజులు గుర్తొచ్చాయి. కాలం గడిచినా ఆ అనుబంధం మాత్రం మారలేదు. మమత కుటుంబంలో జరిగిన విషాదం గురించి తెలుసుకున్నప్పుడు చాలా బాధ వేసింది. ఈ కష్టసమయంలో ఆమె ఒంటరిగా ఉండకూడదనే ఉద్దేశంతో అందరం కలిసి మా వంతు సహాయం అందించాం,” అని తెలిపారు. మరో స్నేహితుడు మాట్లాడుతూ “మేమిచ్చింది పెద్ద సహాయం కాకపోవచ్చు... కానీ ఆ సమయంలో ఆమెకు మనోధైర్యం ఇవ్వాలనే ఉద్దేశంతో ముందుకొచ్చాం. స్నేహం అంటే కేవలం పాఠశాల రోజుల వరకే కాదు... జీవితాంతం ఒకరికొకరు అండగా నిలబడటమే నిజమైన స్నేహం,” అని అన్నారు. ఇంకొకరు భావోద్వేగంగా మాట్లాడుతూ “బాధలో ఉన్న స్నేహితురాలికి ధైర్యం చెప్పగలిగితే అదే మనకు పెద్ద సంతృప్తి. డబ్బు కంటే మేమున్నామనే నమ్మకం ఆమెకు ఇవ్వడం ముఖ్యం అనిపించింది,” అని తెలిపారు. స్నేహితుల ఈ మాటలు అక్కడున్న వారందరి హృదయాలను తాకాయి. మనిషి జీవితంలో సంపాదించేది డబ్బు కాదు... మనుషుల మనసులు. కష్టకాలంలో ముందుకు వచ్చే చేయి, బాధలో అండగా నిలిచే హృదయం -- ఇవే జీవితాన్ని గొప్పగా నిలబెడతాయి. అంబాల పూర్వ విద్యార్థులు చేసిన ఈ సహాయం ఒక కుటుంబానికి ధైర్యంగా మారింది. ఈ సంఘటన మళ్లీ గుర్తు చేసింది -- స్నేహం అంటే కేవలం నవ్వులు పంచుకోవడం కాదు... కన్నీళ్లను కూడా పంచుకోవడం. అదే నిజమైన బంధం... అదే మానవత్వం.

# మరో 15 ఏళ్లు మనం ఇలాగే బలంగా నిలబడాలి: సీఎం చంద్రబాబు

**ఐక్యంగా ఉంటేనే గుజరాత్ తరహాలో అభివృద్ధి సాధ్యమని స్పష్టం**
**ప్రభుత్వ విజయాలను ఎమ్మెల్యేలు ఓన్ చేసుకోవాలని, సభకు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశం**
**కేంద్రం సహకారంతోనే పోలవరం, అమరావతి, స్టీల్ ప్లాంట్ వంటివి గాడిన పడ్డాయని వెల్లడి**
**విభేదాలుంటే అంతర్గతంగా చర్చిద్దామని పవన్ పిలుపు**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**



రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి మరో 15 ఏళ్ల పాటు ఐక్యంగా, బలంగా కొనసాగాలని, అప్పుడే గుజరాత్ తరహాలో సుస్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. ఎన్నికల సమయంలో ప్రజల ముందు ఏ స్ఫూర్తితో నిలబడ్డామో, అదే ఐక్యతను భవిష్యత్తులోనూ కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం అసెంబ్లీ కమిటీ హాలులో జరిగిన ఎన్డీఏ శాసనసభా పక్ష సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఉద్దేశించి ఆయన సుదీర్ఘంగా ప్రసంగించారు. గడిచిన 20 నెలల్లో కూటమి నాయకత్వంలో ఎక్కడా విభేదాలు రాకపోవడం శుభపరిణామమని, ఇదే ఐక్యతతో పనిచేసి ఎమ్మెల్యేలు ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఎన్నికల నాటి కంటే ఇప్పుడు కూటమిపై ప్రజా మద్దతు మరింత పెరిగిందని చంద్రబాబు అన్నారు. “గుజరాత్‌లో బీజేపీ వరుసగా ఐదుసార్లు గెలిచి అధికారంలో ఉంది. ఒకే ప్రభుత్వం సుదీర్ఘకాలం కొనసాగడం వల్లే అక్కడ అభివృద్ధి సాధ్యమైంది. మన రాష్ట్రంలోనూ అదే జరగాలి. మరో 15 ఏళ్ల పాటు మూడు పార్టీలు ఐక్యంగా ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడిగే పరిస్థితి రావాలి. అప్పుడే శాశ్వతంగా రాజకీయాల్లో నిలబడగలం” అని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులకు ముఖ్యమంత్రి పలు కీలక సూచనలు చేశారు. “అసెంబ్లీ సమావేశాలను ప్రతి సభ్యుడు సీరియస్‌గా తీసుకోవాలి. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అందరూ సభలోనే ఉండాలి. నేను కూడా సభను పూర్తిగా ఫాలో అవుతాను. సభలో సబ్జెక్టులపై అర్థవంతమైన చర్చలు జరగాలి. ఎదుటివారు తిట్టారని మనం కూడా బూతులు తిట్టకూడదు. ప్రజామోదయోగ్యంగా సభను నడుపుదాం” అని అన్నారు. త్వరలోనే జిల్లాల వారీగా ఎమ్మెల్యేలు, ఎంపీలు, కలెక్టర్లు, ఎస్పీలతో ఉమ్మడి సమావేశాలు నిర్వహించి, నియోజకవర్గాల్లో పెండింగ్ పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం వల్లే రాష్ట్రం వేగంగా కోలుకుంటోందని చంద్రబాబు వివరించారు. “వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని గాడిన పెట్టామంటే దానికి కేంద్రం చేయూతే కారణం. అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు కేంద్రం నిధులు ఇవ్వకపోయి ఉంటే అవి ముందుకు కదిలేవి కావు. 2027 జూన్ నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం ఇస్తున్నామంటే అది కేంద్రం సాయంతోనే. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను నిలబెట్టేందుకు కేంద్రం తన పాలసీనే మార్చుకుంది. ఫలితంగా, మొదటిసారిగా స్టీల్ ప్లాంట్ ఒక్క నెలలో రూ.54 కోట్ల లాభాలు సాధించింది. సూపర్ సిక్స్‌తో సహా అన్ని పథకాలు అమలు చేస్తున్నామంటే దాని వెనుక కేంద్రం అండ ఉంది. ఈ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రతి ఎమ్మెల్యే ఓన్ చేసుకోవాలి” అని ఆయన పిలుపునిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కూటమి నేతలు ఎదుర్కొన్న అణచివేతను చంద్రబాబు గుర్తుచేశారు. పవన్ కల్యాణ్‌ను విశాఖలో హోటల్ గదికే పరిమితం చేయడం, తన అరెస్టు సమయంలో ఆయనకు అడుగడుగునా అడ్డంకులు సృష్టించడం వంటి ఘటనలను ప్రస్తావించారు. అలాంటి ఎన్నో సవాళ్లను ఎదుర్కొని ఐక్యంగా నిలబడి గెలిచామని, ఈ స్ఫూర్తిని ఎప్పటికీ మరువకూడదని హితవు పలికారు. ముఖ్యమంత్రి అభిప్రాయంతో డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పూర్తిగా ఏకీభవించారు. గత 20 నెలలుగా ఐక్యంగా పనిచేసి, వైసీపీ ఐదేళ్ల విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించి ప్రగతి బాట పట్టిస్తున్నామని అన్నారు. “రాష్ట్రాభివృద్ధి కోసం మరో 15 ఏళ్లు కూటమి కలిసి ఉంటుంది. ఐక్యంగా ముందుకు వెళ్తుంది. ఎన్నికల్లో ఏ స్ఫూర్తితో పనిచేశామో, అదే స్ఫూర్తి భవిష్యత్తులోనూ అవసరం. పార్టీల మధ్య ఏవైనా భిన్నాభిప్రాయాలు ఉంటే, వాటిని అంతర్గతంగా కూర్చుని పరిష్కరించుకోవాలి. ప్రతి ఒక్కరూ కూటమి ధర్మానికి కట్టుబడి పనిచేయాలి” అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.



# కాంగ్రెస్ ప్రభంజనం ఖాయం

**ఓటర్లు మావైపే నిలిచారు: మహేశ్ కుమార్ గౌడ్**
**మున్సిపల్ ఎన్నికల్లో 90 శాతం స్థానాలు గెలుస్తామని కాంగ్రెస్ ధీమా**
**సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనకే ప్రజల మద్దతు అని వెల్లడి**
**ఆరు గ్యారంటీల అమలు సానుకూలంగా పనిచేసిందన్న మహేశ్ గౌడ్**
**పట్టణ ఓటర్లు కాంగ్రెస్ వైపే ఉన్నారని స్పష్టం**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

తెలంగాణలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించనుందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 90 శాతం మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను కాంగ్రెస్ కైవసం చేసుకోవడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో పోలింగ్ సరళిని గమనిస్తే అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధిక్యంలో నిలవబోతోందని మహేశ్ గౌడ్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న ప్రజా పాలనకు, సంక్షేమ పథకాలకు పట్టణ ఓటర్లు మద్దతు పలికారని ఆయన వివరించారు. ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో పూర్తి సంతృప్తి ఉందని, ఈ ఫలితాలతో అది నిరూపితమవుతుందని తెలిపారు. ఆరు గ్యారంటీల అమలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు ప్రజల ఆదరణ చూరగొన్నాయని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం సానుకూల ఫలితాలను ఇస్తుందని చెప్పారు. ఎన్నికల్లో గెలుపు కోసం శ్రమించిన ప్రతి కార్యకర్తకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## ఎప్‌స్టీన్‌తో భేటీ... రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై మండిపడిన కేంద్రమంత్రి

**ఎప్‌స్టీన్ ఫైల్స్‌పై రాహుల్ ఆరోపణలను ఖండించిన మంత్రి హర్దీప్ పూరి**
**తాను ఎప్‌స్టీన్‌ను మూడు, నాలుగు సార్లు కలిశానని అంగీకారం**
**అవి వృత్తిపరమైన సమావేశాలేనని, ఆరోపణలతో సంబంధం లేదని స్పష్టీకరణ**
**రాహుల్ గాంధీ నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమర్శ**
**పార్లమెంట్‌లో బడ్జెట్ చర్చల సందర్భంగా పూరి పేరును ప్రస్తావించిన రాహుల్**

ఢిల్లీ, జై భీమ్ న్యూస్



అమెరికాలో సంచలనం సృష్టించిన జెఫ్రీ ఎప్‌స్టీన్ ఫైల్స్ విషయంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి స్పందించారు. తాను ఎప్‌స్టీన్‌ను కలిసిన మాట వాస్తవమేనని, అయితే అది కేవలం వృత్తిపరమైన సందర్భంలోనే జరిగిందని స్పష్టం చేశారు. ఎప్‌స్టీన్‌పై ఉన్న లైంగిక ఆరోపణలతో తనకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. పార్లమెంట్‌లో బడ్జెట్ చర్చల సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ, ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో హర్దీప్ సింగ్ పూరి పేరు కూడా ఉందని, ఆయనకు ఎప్‌స్టీన్‌తో ఏం సంబంధమని ప్రశ్నించారు. ఈ ఆరోపణలపై బుధవారం మీడియా సమావేశంలో మంత్రి పూరి వివరణ ఇచ్చారు. "ఐక్యరాజ్యసమితిలో భారత రాయబారిగా పనిచేసిన తర్వాత నేను ఇంటర్నేషనల్ పీస్ ఇన్‌స్టిట్యూట్ (ఐపీఐ)లో చేరాను. అక్కడ నా బాస్ అయిన టెర్జే రోడ్-లార్సెన్‌కు ఎప్‌స్టీన్ తెలుసు. ఆ కారణంగానే నేను ఎప్‌స్టీన్‌ను మూడు, నాలుగు సార్లు కలిశాను. ఒక్కసారి మాత్రమే ఈమెయిల్ ద్వారా సంభాషణ జరిగింది" అని తెలిపారు. ఈ సమావేశాలకు, ఎప్‌స్టీన్‌పై వచ్చిన ఆరోపణలకు ఎటువంటి సంబంధం లేదని ఆయన నొక్కిచెప్పారు. రాహుల్ గాంధీ నిరాధార ఆరోపణలు చేయడం అలవాటుగా మార్చుకున్నారని, బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ఇలా మాట్లాడటం సరికాదని విమర్శించారు. కొందరు నేతలు అప్పుడప్పుడు దేశానికి వచ్చి, పార్లమెంటులో సమాధానాలు వినకుండా వాకౌట్ చేస్తారని పరోక్షంగా రాహుల్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అమెరికాలో సెక్స్ ట్రాఫికింగ్ ఆరోపణలు ఎదుర్కొన్న జెఫ్రీ ఎప్‌స్టీన్ 2019లో జైలులో మరణించిన విషయం తెలిసిందే. ఇటీవల ఆయన కేసులకు సంబంధించిన ఫైల్స్‌ను అమెరికా ప్రభుత్వం విడుదల చేయడంతో పలువురు ప్రముఖుల పేర్లు బయటకు వచ్చాయి. ఈ అంశం ఇప్పుడు భారత రాజకీయాల్లోనూ చర్చనీయాంశంగా మారింది.

## హైదరాబాద్‌లో వెయ్యి కోట్ల విలువైన భూములను కాపాడిన హైడ్రా

**హైదరాబాద్‌లో రూ.1,003 కోట్ల విలువైన ప్రభుత్వ భూములను కాపాడిన హైడ్రా**
**జూబ్లీహిల్స్‌లో రూ.3 కోట్ల విలువైన పార్కు స్థలం స్వాధీనం, అక్రమ నిర్మాణం కూల్చివేత**
**ఖానామెట్‌లో రూ.1,000 కోట్ల విలువైన 5 ఎకరాల భూమికి ఫెన్సింగ్ ఏర్పాటు**
**ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించిన అధికారులు**
**కబ్జాదారులపై కేసులు నమోదు చేసి, భూములకు రక్షణ కల్పించిన హైడ్రా**



హైదరాబాద్, జై భీమ్ న్యూస్

హైదరాబాద్ మహానగరంలో అత్యంత విలువైన ప్రభుత్వ భూములపై కన్నేసిన కబ్జాకోరులపై 'హైడ్రా' ఉక్కుపాదం మోపుతోంది. నగరంలోని అత్యంత ఖరీదైన ప్రాంతాలైన జూబ్లీహిల్స్, ఖానామెట్‌లలో జరిగిన రెండు వేర్వేరు కబ్జా యత్నాలను భగ్నం చేసింది. ఈ చర్యల ద్వారా సుమారు రూ. 1,003 కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తులను కాపాడినట్లు అధికారులు తెలిపారు. హైడ్రా ప్రజావాణికి అందిన ఫిర్యాదుల మేరకు కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాలతో అధికారులు బుధవారం ఈ చర్యలు చేపట్టారు. జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆసుపత్రి ఔట్ గేట్‌కు ఎదురుగా ఉన్న దాదాపు 2 ఎకరాల పార్కు స్థలాన్ని ఓ వ్యక్తి ఆక్రమించుకునే ప్రయత్నం చేశాడు. అక్కడ ఓ ఇంటిని అద్దెకు తీసుకుని లేడీస్ హాస్టల్ నడుపుతున్న సదరు వ్యక్తి, పార్కుకు చెందిన 150 గజాల స్థలంపై కన్నేశాడు. సుమారు 50 గజాల మేర పార్కులోకి చొచ్చుకెళ్లి పాత భవనానికి ఆనుకుని మూడు అంతస్తుల అక్రమ నిర్మాణం చేపట్టాడు. మరో 100 గజాల స్థలాన్ని తన సొంత పార్కుగా మార్చుకుని ఫార్మ్ హౌస్ తరహాలో వాడుకుంటున్నాడు. దీనిపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాలతో జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి హైడ్రా బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపాయి. కబ్జా నిజమేనని నిర్ధారించుకుని బుధవారం మూడు అంతస్తుల అక్రమ నిర్మాణాన్ని కూల్చివేశారు. సుమారు రూ.3 కోట్ల విలువైన ఆ పార్కు స్థలానికి ఫెన్సింగ్ వేసి రక్షణ కల్పించారు. కబ్జాకు పాల్పడిన వ్యక్తిపై పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. మరో ఘటనలో, హైటెక్స్ ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ సమీపంలోని ఖానామెట్‌లో ఉన్న 5 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. గతంలో ఈ భూమిని ప్రభుత్వం ఆల్ ఇండియా వెలమ సంఘానికి కేటాయించింది. అయితే, కుల సంఘాలకు భూముల కేటాయింపుపై కొందరు కోర్టును ఆశ్రయించడంతో హైకోర్టు స్టే విధించింది. ఇదే అదనుగా కొందరు స్థానికులు వెనుక వైపు నుంచి మట్టి పోస్తూ స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నించారు. దీనిపై సంఘం ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. కోర్టు తీర్పు వెలువడే వరకు భూమిని కాపాడాలని కోరారు. దీంతో రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు, సుమారు రూ.1000 కోట్ల విలువైన ఈ 5 ఎకరాల భూమి చుట్టూ ఫెన్సింగ్ వేసి, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ విధంగా ప్రజావాణి ద్వారా అందిన సమాచారంతో హైడ్రా అధికారులు సకాలంలో స్పందించి వేల కోట్ల రూపాయల ప్రభుత్వ ఆస్తులను కాపాడారు.

## ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయిన అభిషేక్ శర్మ

**కడుపు నొప్పితో ఆసుపత్రిలో చేరిన అభిషేక్ శర్మ డిశ్చార్జ్**
**నమీబియాతో మ్యాచ్‌లో ఆడతాడో లేదో మ్యాచ్ రోజు నిర్ణయం**
**స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా కూడా పూర్తి ఫిట్‌గా ఉన్నాడని వెల్లడి**
**పాకిస్థాన్‌తో మ్యాచ్ కోసం ఉత్సాహంగా ఎదురుచూస్తున్నామన్న తిలక్ వర్మ**
**ఈ నెల 15న కొలంబో వేదికగా భారత్, పాకిస్థాన్ మ్యాచ్**




ఢిల్లీ, జై భీమ్ న్యూస్

భారత యువ బ్యాటర్ అభిషేక్ శర్మ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యాడు. కడుపు నొప్పితో సోమవారం ఆసుపత్రిలో చేరిన అతడు, ప్రస్తుతం కోలుకుంటున్నాడు. అయితే నమీబియాతో జరగబోయే మ్యాచ్‌లో అతడు ఆడతాడా లేదా అన్నది మ్యాచ్ రోజునే తేలుతుందని సహచర ఆటగాడు తిలక్ వర్మ వెల్లడించాడు. స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా కూడా పూర్తిగా ఫిట్‌గా ఉన్నాడని, జట్టు యాజమాన్యం అతడి విషయంలో నిర్ణయం తీసుకుంటుందని తెలిపాడు. ఉదర సంబంధిత ఇన్ఫెక్షన్ కారణంగా అభిషేక్ సోమవారం నుంచి ఆసుపత్రిలో ఉన్నాడని, మంగళవారం జరిగిన ట్రైనింగ్ సెషన్‌కు కూడా దూరమవడం తెలిసిందే. ఈ విషయంపై గురువారం మీడియా సమావేశంలో మాట్లాడిన తిలక్ వర్మ, "ఢిల్లీకి చేరుకున్నాక అభిషేక్‌ను పరీక్షల కోసం ఆసుపత్రికి తీసుకెళ్లాం. అతడు ఈరోజే డిశ్చార్జ్ అయ్యాడు, ప్రస్తుతం బాగానే ఉన్నాడు. మ్యాచ్‌కు మరో రోజు సమయం ఉంది కాబట్టి, అతడి పరిస్థితిని బట్టి తుది నిర్ణయం తీసుకుంటాం" అని వివరించాడు. ఇక జస్‌ప్రీత్ బుమ్రా ఆరోగ్యంపై కూడా తిలక్ స్పందించాడు. "బుమ్రా ఇప్పుడు పూర్తి ఫిట్‌గా ఉన్నాడు. అతడి ఆరోగ్యం మెరుగ్గా ఉంది. జట్టు అతడి విషయంలో నిర్ణయం తీసుకుంటుంది. బహుశా రేపటి మ్యాచ్‌కు అతడు అందుబాటులో ఉంటాడని భావిస్తున్నా" అని చెప్పాడు. అనంతరం, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న పాకిస్థాన్‌తో మ్యాచ్ గురించి కూడా తిలక్ వర్మ మాట్లాడాడు. ఈ నెల 15న కొలంబో వేదికగా జరగనున్న ఈ మ్యాచ్ కోసం తాము ఎంతో ఉత్సాహంగా ఉన్నామని చెప్పాడు. "పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడటానికి మేం సిద్ధంగా ఉన్నాం. ఇతర జట్ల ఆటతీరును గమనిస్తున్నాం. మేం ఇప్పటికే మ్యాచ్ జోన్‌లో ఉన్నాం, త్వరలోనే మా ప్రణాళికలు మొదలవుతాయి" అని తిలక్ వర్మ ముగించాడు.

## తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు

**పోలింగ్ శాతం ఎంతంటే...!**
**ప్రశాంతంగా ముగిసిన తెలంగాణ మున్సిపల్ ఎన్నికల పోలింగ్**
**రాష్ట్రవ్యాప్తంగా 73.03 శాతం పోలింగ్ నమోదు**
**అత్యధికంగా చౌటుప్పల్‌లో, అత్యల్పంగా నందికొండలో ఓటింగ్**
**ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు, 14న మేయర్, చైర్‌పర్సన్ల ఎన్నిక**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

తెలంగాణలో పురపాలక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. రాష్ట్రంలోని 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీల్లో బుధవారం జరిగిన ఈ ఎన్నికల్లో ఓటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 73.03 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. వివరాల్లోకి వెళితే, ఏడు కార్పొరేషన్ల పరిధిలో 66.05 శాతం పోలింగ్ నమోదు కాగా, 116 మున్సిపాలిటీల్లో 75.88 శాతం ఓటింగ్ జరిగింది. అత్యధికంగా చౌటుప్పల్ మున్సిపాలిటీలో 91.91 శాతం పోలింగ్ నమోదు కావడం విశేషం. అదే సమయంలో, అత్యల్పంగా నందికొండ మున్సిపాలిటీలో 59.68 శాతం పోలింగ్ నమోదైంది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. అయితే, క్యూ లైన్లలో నిల్చున్న వారికి రాత్రి 7 గంటల వరకు ఓటు వేసే అవకాశం కల్పించారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 8,203 పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. కొన్ని చోట్ల స్వల్ప ఘర్షణలు మినహా, పోలింగ్ ప్రక్రియ మొత్తం ప్రశాంత వాతావరణంలో సాగింది. వృద్ధులు, వికలాంగులకు పోలీసులు సహాయం అందించి ఓటు వేయించారు. పోలీసు సిబ్బంది అంకితభావంతో పనిచేశారని డీజీపీ శివధర్ రెడ్డి ప్రశంసించారు. ఈ ఎన్నికల్లో 52 లక్షల మందికి పైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఆ తర్వాత ఫిబ్రవరి 14న మేయర్, చైర్‌పర్సన్ల ఎన్నిక, ఫిబ్రవరి 16న వారి ప్రమాణ స్వీకారం ఉంటాయి.

## టీ20 వరల్డ్ కప్‌లో ఆసీస్ బోణీ... ఐర్లాండ్‌పై ఘనవిజయం

ఢిల్లీ, జై భీమ్ న్యూస్

టీ20 ప్రపంచకప్ 2026లో ఆస్ట్రేలియా శుభారంభం చేసింది. కొలంబో వేదికగా బుధవారం జరిగిన గ్రూప్-బి మ్యాచ్‌లో ఐర్లాండ్‌ను 67 పరుగుల భారీ తేడాతో చిత్తు చేసింది. బౌలర్లు ఆడమ్ జంపా, నాథన్ ఎల్లిస్ చెరో నాలుగు వికెట్లతో ఐర్లాండ్ పతనాన్ని శాసించగా, అంతకుముందు బ్యాటర్లు రాణించి భారీ స్కోరు అందించారు. లక్ష్యఛేదనలో ఐర్లాండ్ చేతులెత్తేసింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. ఓపెనర్ జోష్ ఇంగ్లిస్ (17 బంతుల్లో 37), మార్కస్ స్టోయినిస్ (29 బంతుల్లో 45), మాట్ రెన్‌షా (33 బంతుల్లో 37) కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. దీంతో ఆస్ట్రేలియా, ఐర్లాండ్ ముందు 183 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. ఐర్లాండ్ బౌలర్లలో మార్క్ అడైర్ రెండు వికెట్లు తీశాడు. 183 పరుగుల లక్ష్య ఛేదనలో ఐర్లాండ్ ఏ దశలోనూ పోటీ ఇవ్వలేకపోయింది. ఆస్ట్రేలియా బౌలర్ల ధాటికి ఐరిష్ బ్యాటర్లు వరుసగా పెవిలియన్‌కు క్యూ కట్టారు. ఆ జట్టు 16.5 ఓవర్లలో 115 పరుగులకే ఆలౌట్ అయింది. జార్జ్ డాక్రెల్ (41) ఒక్కడే కాస్త పోరాటపటిమ చూపాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో స్పిన్నర్ ఆడమ్ జంపా, పేసర్ నాథన్ ఎల్లిస్ చెరో 4 వికెట్లు తీసి ఐర్లాండ్ బ్యాటింగ్ ఆర్డర్‌ను కుప్పకూల్చారు. వీరిద్దరూ కలిసి కేవలం 35 పరుగులిచ్చి 8 వికెట్లు పంచుకుని ఆస్ట్రేలియాకు సునాయాస విజయాన్ని అందించారు.

## తెలంగాణలో ముగిసిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్... ఎల్లుండి కౌంటింగ్

**రాష్ట్రంలోని 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు ఎన్నికలు**
**బ్యాలెట్ బాక్సుల్లో అభ్యర్థుల భవితవ్యం**
**ఈ నెల 13న ఓట్ల లెక్కింపు**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

తెలంగాణలో ఉత్కంఠ నడుమ మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీల పరిధిలో ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5 గంటల వరకు నిరాటంకంగా కొనసాగింది. పలుచోట్ల ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ సమయం ముగిసేసరికి క్యూలైన్లలో ఉన్నవారికి అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు. ఎన్నికల ప్రక్రియ చాలావరకు ప్రశాంతంగా ముగిసినప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో స్వల్ప ఉద్రిక్తతలు, ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. నగరంలోని 58వ డివిజన్‌లో బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగి ఘర్షణకు దారితీసింది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు లాఠీచార్జి చేయాల్సి వచ్చింది. ఈ ఘటనలో పలువురు బీజేపీ కార్యకర్తలు గాయపడగా, కొందరి చేతులు విరిగినట్లు సమాచారం. కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యక్తిగత ఫొటోగ్రాఫర్‌కు కూడా గాయాలయ్యాయి. దొంగ ఓట్లపై ఫిర్యాదు చేస్తే తమపైనే పోలీసులు దాడి చేశారని ఆరోపిస్తూ బీజేపీ నేతలు జిల్లా పరిషత్ కార్యాలయం ముందు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో అక్కడ భారీగా పోలీసులను మోహరించారు. ఇదే కరీంనగర్‌లోని 34వ డివిజన్, హుస్సేనీపుర ప్రాంతంలో దొంగ ఓట్ల వ్యవహారం కలకలం రేపింది. ఓ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో అక్రమంగా ఓట్లు వేస్తున్న ఇద్దరు యువకులను స్థానికులు పట్టుకున్నారు. వారి వద్ద నకిలీ ఆధార్ కార్డులను గుర్తించి పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనపై ఎంఐఎం అభ్యర్థి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, ఆ బూత్‌లో రీపోలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 2569 మున్సిపల్ వార్డులు, 412 కార్పొరేషన్ వార్డులకు ప్రజలు తమ తీర్పును బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తం చేశారు. ఈ నెల 13వ తేదీ ఉదయం 8 గంటల నుంచి 136 కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కానుంది. అదే రోజు మధ్యాహ్నానికల్లా ఫలితాలపై స్పష్టత రానుంది. అనంతరం, ఈ నెల 16న మేయర్, మున్సిపల్ ఛైర్మన్ల ఎన్నిక జరగనుంది. ఫలితాల కోసం అన్ని రాజకీయ పార్టీలతో పాటు ప్రజలు కూడా ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.






# ఎంబీబీఎస్ పూర్తి


## వైద్య పట్టా అందుకున్న నటి శ్రీలీల

**సినిమాల్లో నటిస్తూనే వైద్య విద్యను అభ్యసిస్తున్న నటి**
**ఫిబ్రవరి 10న పట్టా అందుకున్న శ్రీలీల**
**శుభాకాంక్షలు చెబుతున్న అభిమానులు, నెటిజన్లు**

అందాల హీరోయిన్ శ్రీలీల ఇప్పుడు అధికారికంగా డాక్టర్ అయ్యారు. సినిమాల్లో నటిస్తూనే ఆమె వైద్య విద్యను అభ్యసించారు. ఆమె ముంబైలోని డివై పాటిల్ విశ్వవిద్యాలయంలో ఎంబీబీఎస్ పూర్తి చేసి వైద్య పట్టాను అందుకున్నారు. ఫిబ్రవరి 10న జరిగిన ఈ వేడుకకు సంబంధించిన చిత్రాలు, వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. అభిమానులు, పలువురు నెటిజన్లు ఆమెకు శుభాకాంక్షలు చెబుతున్నారు. ఒక చిత్రంలో వేదికపై మెరూన్ రంగు దుస్తులు ధరించిన శ్రీలీల స్నాతకోత్సవ వేడుకలో డిగ్రీని స్వీకరిస్తున్నట్లు ఉంది. తన ఇంట్లో జరిగిన ఒక సంఘటన కారణంగా తాను డాక్టర్ కావాలని నిర్ణయించుకున్నట్లు శ్రీలీల ఒక సందర్భంలో వెల్లడించారు. ఓసారి తన అమ్మమ్మ కిందపడిపోయినప్పుడు, వైద్యుడైన తన అన్నయ్య వచ్చి చిన్నపాటి చేయడంతో ఆమె మామూలు స్థితికి వచ్చిందని అన్నారు. అప్పుడే తాను డాక్టర్ కావాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. ఆ కారణంగానే సినిమాల్లోకి వచ్చినప్పటికీ డాక్టర్‌గా సేవ చేయాలన్న తన సంకల్పాన్ని వదల్లేదని అన్నారు.

# సెంగోల్ కోసం భీకర యుద్ధం

**అదరగొడుతున్న నిఖిల్ 'స్వయంభూ' టీజర్**
**యువ హీరో నిఖిల్ 'స్వయంభూ' టీజర్ విడుదల**
**సెంగోల్ కోసం జరిగే యుద్ధం నేపథ్యంలో కథ**
**భీకరమైన యోధుడి పాత్రలో నిఖిల్ కొత్త అవతారం**
**యాక్షన్ రోల్‌లో ఆకట్టుకున్న కథానాయిక సంయుక్త**
**ప్రపంచవ్యాప్తంగా పలు భాషల్లో సినిమా విడుదల**




యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ్ కథానాయకుడిగా నటిస్తున్న భారీ పీరియాడిక్ యాక్షన్ చిత్రం 'స్వయంభూ'. భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో సంయుక్త, నభా నటేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన టీజర్‌ను మేకర్స్ విడుదల చేయగా, దీనికి అద్భుతమైన స్పందన లభిస్తోంది. టీజర్‌లోని విజువల్స్, యాక్షన్ సన్నివేశాలు సినిమాపై అంచనాలను భారీగా పెంచేశాయి. టీజర్ ప్రకారం, శ్రీరాముడికి శివుడు బహూకరించిన పవిత్రమైన సెంగోల్ (రాజదండం) చుట్టూ ఈ కథ నడుస్తుంది. కాలక్రమేణా ఆ సెంగోల్ అదృశ్యం కావడం, దాన్ని దక్కించుకోవడానికి రాజ్యాల మధ్య భీకర యుద్ధాలు జరగడం వంటి అంశాలను చూపించారు. ధర్మాన్ని నిలబెట్టడం కోసం పోరాడే ఒక భీకర యోధుడిగా నిఖిల్ పాత్రను పరిచయం చేశారు. క్రీ.శ. 985 నాటి చారిత్రక నేపథ్యంతో, పురాణాలను జోడించి దర్శకుడు ఈ కథను ఆసక్తికరంగా తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది. పొడవాటి జుట్టు, మెలితిప్పిన మీసం, గడ్డంతో ఉన్న నిఖిల్, ఒక యోధుడి పాత్రలో ఒదిగిపోయారు. నిఖిల్ చేసిన కత్తి యుద్ధాలు, పోరాట సన్నివేశాలు ఆకట్టుకుంటున్నాయి. కథానాయికలు సంయుక్త, నభా నటేష్ కూడా కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, బలమైన పాత్రల్లో కనిపించనున్నారు. ముఖ్యంగా సంయుక్త విలువిద్య, కత్తిసాములో ప్రావీణ్యం ఉన్న మహిళగా కనిపించారు. ఈ పాత్ర కోసం గుర్రపుస్వారీ, విలువిద్యలో ప్రత్యేక శిక్షణ తీసుకున్నానని, ఇది తన కెరీర్‌లో ఎంతో సంతృప్తినిచ్చిన పాత్ర అని ఆమె తెలిపారు. పిక్సెల్ స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి కె.కె. సెంథిల్ కుమార్ సినిమాటోగ్రఫీ, రవి బస్రూర్ సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళంతో పాటు హిందీ, చైనీస్, స్పానిష్, అరబిక్ భాషల్లో ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు.



# తెలుగు తెరపై అందమైన వారసత్వం.. ఐశ్వర్య అర్జున్!

**తెలుగులో ఎంట్రీ ఇస్తున్న ఐశ్వర్య అర్జున్**
**ఈ నెల 14న విడుదలవుతున్న 'సీతా పయనం'**
**టైటిల్ పరంగా మంచి మార్కులు**
**దర్శకుడిగా వ్యవహరించిన అర్జున్**

స్టార్ హీరోల వారసుల పిల్లలు హీరోలుగా తమ జోరు చూపించడం చాలా కాలం నుంచి ఉన్నదే. అయితే స్టార్ హీరోల కూతుళ్లు మాత్రం హీరోయిన్ కావాలనే ఆలోచన చేసేవారు కాదు. అందుకు అనేక కారణాలు కనిపిస్తాయి. అయితే అలాంటి కాలం గతంలోకి జారిపోయి చాలాకాలమే అవుతోంది. సీనియర్ స్టార్ హీరోల కూతుళ్లు హీరోయిన్స్ గా తెరపై సందడి చేయడానికి ఉత్సాహాన్ని కనబరుస్తూ వస్తున్నారు. అలాంటి హీరోయిన్స్ జాబితాలో ఇప్పుడు అర్జున్ కూతురు ఐశ్వర్య కూడా చేరిపోయింది. ఐశ్వర్య 2013లోనే ఎంట్రీ ఇచ్చింది. అయితే కెరియర్ ను ఆమె సీరియస్ గా తీసుకున్నట్టుగా కనిపించలేదు. తమిళ .. కన్నడ భాషల్లో మాత్రమే రెండు మూడు సినిమాలు చేసిన ఆమె, ఇప్పుడు 'సీతా పయనం' అనే సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నెల 14వ తేదీన ఈ సినిమాను భారీ స్థాయిలో రిలీజ్ చేస్తున్నారు. ఇది ప్రేమకథా చిత్రం .. ఈ సినిమాకి అర్జున్ దర్శకత్వం వహించడం విశేషం. తండ్రి దర్శకత్వంలో లవ్ స్టోరీస్ చేయవలసి రావడం నిజానికి కాస్త ఇబ్బందిని కలిగించే విషయమే. అయినా అర్జున్ ను ఒక దర్శకుడిగా మాత్రమే భావిస్తూ ఐశ్వర్య ఈ సినిమా చేసింది. గ్లామర్ పరంగా ఐశ్వర్యకి వంక బెట్టాల్సిన అవసరం లేదు. మరి నటన పరంగా ఎన్ని మార్కులు పడతాయనేది చూడాలి. అర్జున్ చాలా కసరత్తు చేసి తీసిన ఈ సినిమా, ఎలాంటి ఫలితాన్ని రాబడుతుందనేది చూడాలి.